


# విజయభాను

హైదరాబాద్, మంగళవారం 04-07-2017 | VIJAYABHANU DAILY HYDERABAD EDITION | సంపుటి : 36 సంచిక : 292 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## కల్తీదారులను
# నిర్ధాక్షిణ్యంగా అణచివేయండి

- రాష్ట్రంలో ఇక కల్తీ ఉండకూడదు
- పోలీసు అధికారులకు ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశం
- శాంతిభద్రతల పరిరక్షణ భేష్ అంటూ సీఎం ప్రశంసలు
- సీఎం ఆదేశాలతో కల్తీల నిరోధానికి పోలీసుశాఖ ప్రత్యేక సెల్ ఏర్పాటు



హైదరాబాద్ : రాష్ట్రంలో అన్ని రకాల కల్తీలపై ఉక్కుపాదం మోపాలని ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు పోలీసుశాఖను ఆదేశించారు. కల్తీలకు పాల్పడేవారిని అత్యంత నిర్ధాక్షిణ్యంగా అణచివేయాలని చెప్పారు. ఇందుకోసం ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కల్తీ దందాలను సమూలంగా తుడిచిపెట్టేందుకు ఒకటి రెండు రోజుల్లో సమగ్రమైన వ్యూహాన్ని రూపొందించాలని పోలీసు ఉన్నతాధికారులకు నిర్దేశించారు. కల్తీలకు పాల్పడేవారిని పట్టుకుని కేసులు పెట్టేవారికి ప్రత్యేక ప్రోత్సాహకాలు అందిస్తామని, ఇప్పుడున్న చట్టాలు సరిపోవనుకుంటే ఇంతకన్నా కఠినమైన కొత్త చట్టాలను తీసుకొవస్తామని చెప్పారు. ఏది కావాలన్నా చేద్దాం.. కానీ రాష్ట్రంలో ఈ కల్తీ మాత్రం ఉండకూడదు. సమూలంగా తుడిచిపారేయా లి అని స్పష్టం చేశారు. ఆదివారం ప్రగతి భవన్‌లో డీజీపీ అనురాగ్‌శర్మ సహా పలువురు పోలీస్ ఉన్నతాధికారులతో కల్తీ ఆహార పదార్థాలు, కల్తీ విత్తనాలపై ఆయన సమీక్ష నిర్వహించారు. కల్తీ మహమ్మారిపై పోలీసుశాఖ యుద్ధం ప్రకటించాలని సీఎం చెప్పారు. ఈ మహమ్మారి వల్ల అనేక అనర్థాలు వాటిల్లుతున్నాయని, ఆహార పదార్థాల కల్తీతో ప్రజల ఆరోగ్యాలు పాడవుతుంటే, కల్తీ విత్తనాల కారణంగా రైతులు దారుణంగా నష్టపోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కల్తీలను నిర్ధారించడానికి ఎక్కువ సంఖ్యలో డీఎన్‌ఏ కిట్లు అందిస్తామని చెప్పారు. రాష్ట్రంలో పోలీస్ అధికారులు చేసిన కృషి వల్ల గుడుంబా, పేకాటను నియంత్రించగలిగామని, ఇదే విధంగా కల్తీలను కూడా తరిమేద్దామని అన్నారు.

పోలీస్‌శాఖ పై నుంచి కింది స్థాయి దాకా కల్తీల నివారణను సవాల్‌గా తీసుకోవాలని సీఎం చెప్పారు. డీజీపీ నుంచి స్టేషన్ హౌజ్ ఆఫీసర్ వరకు అంతా త్రికరణశుద్ధితో కల్తీపై యుద్ధం చేయాలి. ఎక్కడికక్కడ నిఘా పెట్టాలి. వ్యవసాయ, ఆరోగ్యశాఖ అధికారులతో సమన్వయం ఏర్పాటు చేసుకోవాలి. దాడులు నిర్వహించాలి. దోషులను గుర్తించాలి. అత్యంత నిరాక్షిణ్యంగా వ్యవహరించాలి. కఠిన శిక్షలు పడే విధంగా చూడాలి. కల్తీలను గుర్తించడానికి ఎక్కువ సంఖ్యలో డీఎన్‌ఏ కిట్లు అందిస్తాం. వీటివల్ల అన్ని రకాల ఆహార పదార్థాలను, ఎరువులు, విత్తనాలను ఎక్కడికక్కడే పరీక్షించవచ్చు. నిర్ధారించవచ్చు.. కల్తీని వెంటనే గుర్తించవచ్చు.. క్షేత్రస్థాయిలో నకిలీలను గుర్తించి నియంత్రించవచ్చు అని సీఎం అన్నారు.

కల్తీలకు పాల్పడే వారిపై పీడీ యాక్టు పెట్టే వెసులుబాటు కూడా కల్పించాం. ఇంకా అవసరమైతే ఇంతకన్నా కఠిన చట్టాలు తెస్తాం. ఏది

తరువాయి 2లో

## ఆగస్టు వరకు
# నాన్-జీఎస్టీ ధరల్లోనే

- మార్కెట్ ఇన్వెంటరీ అయిపోయేంత వరకు
- కిడ్నీ, క్యాన్సర్‌లకు సంబంధించిన ధరలు కిందకి
- ఎన్‌ఎల్‌ఈఎం డ్రగ్స్ ధరల్లో పెంపు




ముంబై : దేశమంతటా ఒకే పన్ను విధానం జీఎస్టీ జూలై 1 నుంచి అమల్లోకి వచ్చేసింది. అన్ని రకాల ఉత్పత్తులు మార్కెట్లో జీఎస్టీ ధరల్లోనే లభ్యమవుతున్నాయి. కానీ ఒక్క ఫార్మాస్యూటికల్ ఉత్పత్తులు మాత్రం పేషెంట్లకు మామూలు ధరల్లోనే లభ్యంకాను న్నాయి. పేషెంట్లు తమకు అవసరమైన మందులను ఆగస్టు వరకు నాన్-జీఎస్టీ ధరల్లోనే కొనుగోలు చేసుకునేలా ఫార్మసీలు, రిటైల్ షాపులు అవకా శం కల్పిస్తున్నాయి.. ఫార్మసీల్లోకి, స్టాకిస్టులు, రిటైల్ షాపుల్లోకి కొత్తగా సరుకు వచ్చేంత వరకు పేషెంట్లకు ఈ నాన్-జీఎస్టీ ధరల్లోనే మందులు లభ్యం కానున్నాయని ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి. మార్కెట్ ఇన్వెంటరీ అయిపోయేంత వరకు ఇది కొనసాగనుందని, సుమారు రెండు నెలల వరకు దీనికి సమయం పట్టవచ్చని ఇండస్ట్రీ నిపుణులు చెప్పారు. ఆగస్టు నుంచి మార్కెట్లోకి వచ్చిన కొత్త స్టాక్‌లకు సమీక్షించిన ఎంఆర్పీలను అప్లయ్ చేస్తారని వారు పేర్కొన్నారు. జీఎస్టీ అమలుతో ఇన్సులిన్, క్రిటికల్-కేర్ ఉత్పత్తులు అంటే కిడ్నీ, క్యాన్సర్‌లకు సంబంధించిన ధరలు కిందకి దిగొచ్చాయి.

కానీ వీటిని అప్లయ్ చేయడానికి మరో రెండు నెలలు పట్టే అవకాశం కనిపిస్తోంది. జీఎస్టీ కింద వీటికి 5 శాతమే పన్ను విధించగా.. అవసరమైన మందులపై మాత్రం 12 శాతం మేర జీఎస్టీ విధించారు. జీఎస్టీ అమలుతో కంపెనీల పన్ను చెల్లింపులు కూడా పెరుగనున్నాయి. దీంతో ఎన్‌ఎల్‌ఈఎం డ్రగ్స్ ధరల్లో స్వల్పంగా 2.29 శాతం పెంపు ఉండనుంది. ఎన్‌ఎల్‌ఈఎం డ్రగ్స్‌లో చాలావరకు ప్రాణాలని కాపాడే మందులే ఉండటం గమనార్హం. ఫార్మా రిటైల్‌మార్కెట్లో ఇవి 25-30

తరువాయి 2లో

## స్టాక్‌మార్కెట్లకు జీఎస్‌టీ కళ



ముంబయి: దేశ ఆర్థిక వ్యవస్థలోనే నవ శకంగా చెప్పుకొంటున్న వస్తు - సేవల పన్ను(జీఎస్‌టీ) స్టాక్‌మార్కెట్లపై సానుకూల ప్రభావాన్ని చూపింది. జులై 1, శనివారం నుంచి జీఎస్‌టీ అమల్లోకి వచ్చిన తర్వాత తొలిరోజు దేశీయ సూచీలు లాభాల్లో పరుగులు తీస్తున్నాయి. సెన్సెక్స్ 300 పాయింట్లకు పైగా ఎగబాకగ, నిఫ్టీ మళ్లీ 9,600పైకి చేరింది. ప్రస్తుతం సెన్సెక్స్ 313 పాయింట్లు లాభపడి 31,234 వద్ద, నిఫ్టీ 91 పాయింట్ల లాభంతో 9,612 పాయింట్ల వద్ద ట్రేడ్ అవుతున్నాయి. డాలర్‌తో రూపాయి మారకం విలువ రూ. 64.75

తరువాయి 2లో

## జస్టిస్ కర్ణన్‌కు సుప్రీంకోర్టులో చుక్కెదురు



దిల్లీ: కోర్టు ధిక్కార కేసులో జైలు శిక్ష అనుభవిస్తున్న కోల్‌కతా హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ కర్ణన్‌ను సర్వోన్నత న్యాయస్థానంలో చుక్కెదురైంది. ఈ కేసులో బెయిల్

తరువాయి 2లో

## కులాలు, వృత్తిదారులకు ప్రభుత్వం అండ

### ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్



హైదరాబాద్ : రాష్ట్రంలోని అన్ని కులాలు, వృత్తిదారులకు కేసీఆర్ ప్రభుత్వం అండగా ఉండి ప్రొత్సహిస్తుందని తెలంగాణ రాష్ట్ర ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్ పేర్కొన్నారు. సుల్తాన్‌బజార్ బడీచౌడి మోతిసింగ్‌లేన్‌లో శ్రీసగర విద్యానిధి సంఘం నూతన భవనాన్ని ఈటల రాజేందర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు ముత్యాల హరికిషన్ సాగర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. ఆర్థికంగా వెనుకబడిన సగర కులస్థుల పిల్లలకు

తరువాయి 2లో

# భావస్వేచ్ఛ కోసం పోరాడుతున్నా : మీరా



హైదరాబాద్: విపక్షాల రాష్ట్రపతి అభ్యర్థి మీరాకుమార్ ప్రచారంలో భాగంగా సోమవారం హైదరాబాద్ చేరుకున్నారు. ఈ సందర్భంగా గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ ప్రజలకు నా శుభాకాంక్షలు. రాష్ట్రపతి అభ్యర్థిగా నాకు మద్దతు ప్రకటించిన 17 విపక్షాలకు నా ధన్యవాదాలు. దేశంలో విలువలు, తత్వాన్ని, సిద్ధాంతాలను కాపాడుకోవాల్సిన అవసరం ఎంతో ఉంది. నేను స్పీకర్‌గా ఉన్నప్పుడే తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది. అది చారిత్రక ఘట్టం. ప్రజల ఆకాంక్షలు నెరవేర్చేందుకే అప్పటి ప్రభుత్వం ఆ నిర్ణయం తీసుకుంది. నాకు మద్దతు పలకాలని తెలంగాణ ప్రజా ప్రతినిధులకు విజ్ఞప్తి చేస్తున్నా. నేను ఒంటరిని కాను. నాకు చాలా మంది మద్దతుంది. నేను భావస్వేచ్ఛ కోసం పోరాడుతున్నా. సిద్ధాంతాల కోసమే రాష్ట్రపతి ఎన్నికల్లో పోటీలో ఉన్నా.. తప్పక విజయం సాధిస్తామన్న విశ్వాసం ఉంది. నాకు మద్దతు ఇవ్వాలని ఎంఐఎంను కూడా కోరుతున్నా.




## టేకిట్-ఈజీ



సిబ్బంది కొరత వలన డెంటిస్ట్ ని అయినా ఆల్‌రౌండర్ని అయ్యా... మీకు అభ్యంతరం లేక పోతే సర్జరీ కూడా వేసెస్తా !!

# అసెంబ్లీ సీట్ల పెంపునకు మేం వ్యతిరేకం కాదు



న్యూఢిల్లీ : ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీ కరణ చట్టం ప్రకారం తెలంగాణలో అసెంబ్లీ సీట్లను పెంచాల్సి ఉన్నదని రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు కే లక్ష్మణ్ అన్నారు. అసెంబ్లీ సీట్ల సంఖ్య పెంపుపై పునర్వ్యవస్థీకరణ చట్టంలోనే స్పష్టత ఉన్నదని, దీనిపై తమకు ఎలాంటి అభ్యంతరం లేదని స్పష్టంచేశారు. ఇతర పార్టీల నుంచి వచ్చిన వారికి అవకాశాలు ఇవ్వడం కోసం మాత్రమే సీట్ల సంఖ్యను పెంచాలనే అభిప్రాయానికి తాము వ్యతిరేకమని అన్నారు. సీట్ల సంఖ్య పెంచవద్దంటూ జాతీయ అధ్యక్షుడు అమిత్‌షాకు ఇటీవల విజ్ఞప్తి చేసిన అంశాన్ని ప్రస్తావించగా లక్ష్మణ్ పైవిధంగా బదులిచ్చారు. ఎన్డీయే తరఫున రాష్ట్రపతి పదవికి పోటీచేస్తున్న రామ్‌నాథ్ కోవింద్‌ను మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. రామ్‌నాథ్ కోవింద్ మంగళవారం హైదరాబాద్ వస్తున్నారని, ఆయనతోపాటు కేంద్ర మంత్రులు అరుణ్‌జైట్లీ, వెంకయ్యనాయుడు కూడా వస్తారని, విమానాశ్రయం నుంచి బీజేపీ కార్యకర్తలు స్వాగతం పలుకుతారని తెలిపారు. తొలుత బీజేపీ ఎమ్మెల్యేలతో, ఆ తర్వాత తెలుగుదేశం, వైఎస్సార్సీపీ ఎమ్మెల్యేలను కలిసి మద్దతు కోరుతారని తెలిపారు. జలవిహార్‌లో టీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలతో సమావేశమవుతారని, అక్కడే మధ్యాహ్నం భోజనం చేసి ఆంధ్రప్రదేశ్ పర్యటనకు వెళ్తారని తెలిపారు. లక్ష్మణ్‌తోపాటు కేంద్ర జలవనరుల మంత్రిత్వశాఖ సలహాదారు వెదిరె శ్రీరాం కూడా ఉన్నారు.

## 7న నవజీవన్ వార్షికోత్సవం

పర్లాఖెముండి : ఈనెల 7వ తేదీన నవజీవన్ ట్రస్టు పేద, అనాథ, అంధుల ఆశ్రమ పదో వార్షికోత్సవం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. చైల్డ్‌లైన్ అధికారులు, చిత్తూరు జిల్లా నుంచి నవ జీవన్ ట్రస్టు ప్రతినిధులతో పాటు ఆచార్య కె.శ్రీధర్ ఆచార్యులు పాల్గొననున్నారు.

అన్న లక్ష్మిపథకంలో వృద్ధులకు నిత్యావసర దినుసులు అందించనున్నారు. పాతపట్నంలో కూడా కార్యక్రమాలు నిర్వ హిస్తామని ఇక్కడి ఆశ్రమ సంక్షే మాధికారి ఎస్.వెంకట రమణ తెలిపారు.

# రక్తదానం మహాదానం



రాయగడ : అన్ని దానాల్లో కల్లా రక్తదానం గొప్పదని, మనం చేసే రక్తదానం ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి ప్రాణదానంతో సమానమని సత్యసాయి నిర్వాహకులు, పూర్వ జిల్లా అధ్యక్షుడు ఆచార్య ఎన్.సాస్మల్ అన్నారు. కాలనీ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో రైతుల ఏర్పాటు చేసిన స్వచ్ఛంద రక్తదాన శిబిరానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. కన్వీనర్ జి.రామి నాయుడు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో దావాల సత్యనారాయణ పాల్గొని రక్తదానం చేయాల్సిన అవసరంపై వివరించారు. కార్యక్రమంలో జిల్లా కేంద్రం ఆసుపత్రి రక్తనిధి వైద్యుడు ఎన్.ఏ.మజీద్, సిబ్బంది పాల్గొని రక్తాన్ని సేకరించారు. 62 యూనిట్ల రక్తం సేకరిం చినట్లు డాక్టర్ మజీద్ తెలిపారు. కార్యక్రమంలో సమన్వయకర్తలు ఎస్.సోమేశ్వరరావు, పి.కె.కె.శర్మ, ఎస్.శారద తదితరులు పాల్గొని సహకరించారు. భక్తులు, స్థానికులు పాల్గొని రక్తదానం చేశారు.

## వైభవంగా శ్రీవారి గరుడవాహన యాత్ర

బళ్లారి : నగరంలో హొసపేటె రహదారిలోని రామేశ్వరినగర్‌లో వెలసిన కలియుగ దైవం శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామి వారి కల్యాణం కన్నుల పండువగా సాగింది. గరుడ వాహన రథ యాత్ర, తదితర పూజలు ఘనంగా నిర్వహిం చారు. తొలుత వేంకటేశ్వర స్వామికి నిత్య కైంక ర్యాలు చేశారు. అనంతరం బ్రహ్మోత్సవ పూజలను వేదపండితులు వైభవోపేతంగా నిర్వహించారు. ఉభయ దేవేరుల సమేత వేంకటేశ్వరుడికి పట్టువస్త్రాలను అలంకరించి ఆలయంలోని పరిణయ మండపంలో వేద మంత్రాల నడుమ కల్యాణాన్ని శాస్త్రోక్తంగా చేపట్టారు. కల్యాణోత్సవంలో నగర మేయర్ రమణ దంపతులు పాల్గొన్నారు. అనంతరం స్వామిని ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త మహేష్ అగివాల్, భక్తులు పాల్గొన్నారు.

## కందకంలో చిక్కిన ఏనుగు పిల్ల సురక్షితం



మడికెరి : కందకంలో ఇరుక్కున్న పిల్ల ఏనుగును అటవీ సిబ్బంది రక్షించారు. క్షేమంగా తల్లివద్దకు చేర్చారు. ఈ సంఘటన జిల్లాలోని తితిమతి అటవీ విభాగం తారికట్టె అడవుల్లో సంభవించింది. అడవుల నుంచి ఆహారాన్ని వెదుక్కుంటూ ఏనుగుల మంద కందకాన్ని దాటింది. అయితే ఆ సమయంలో మందలోని ఐదు నెలల పిల్ల ఏనుగు దాటలేక కందకంలో పడింది. దీన్ని చూసిన ఇతర ఏనుగులు రక్షించేందుకు చేసిన యత్నాలు ఫలించలేదు. ఆ సమయంలో వాహన సంచారంతో పాటు జనసందడి కూడా ఉండడంతో ఏనుగులు తమ గూటికి తిరిగి వెళ్లాయి. పిల్ల ఏనుగు మాత్రం కందకంలోనే ఇరుక్కుంది. దీన్ని చూసిన అటవీ సిబ్బంది సంజు, అతని స్నేహితులు విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. సంఘటనా స్థలానికి చేరుకున్న అటవీ అధికారులు అశోక్, శ్రీపతి, ఇతర సిబ్బంది పిల్ల ఏనుగును సురక్షితంగా కందకం నుంచి వెలికితీసి ఏనుగుల మందకు చేర్చారు. దూరమైం దనుకున్న పిల్ల ఏనుగు చేరేసరికి తల్లి ఏనుగు, ఇతర ఏనుగుల్లో సంతోషం వెల్లివిరిసింది.

# ఎల్ఐసీ ఏజెంట్ల ధర్నా

చెన్నై : జీఎస్టీని నిరసిస్తూ ఎల్ఐసీ ఏజెంట్లు నగరంలోని పలు ప్రాంతాల్లో ధర్నాలు నిర్వహించారు. చెన్నై అన్నాసాలైలోని ఎల్ఐసీ ప్రధాన కార్యాలయం ఎదుట 'ఆల్ ఇండియా ఎల్ఐసీ ఏజెంట్ల సంఘం' చెన్నై డివిజన్ - 1 తరపున ధర్నా జరిగింది.

డివిజన్ సంయుక్త కార్యదర్శి ఆర్.నాగరాజన్ నేతృత్వం వహించారు. సుమారు 200 మంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాగరాజన్ మాట్లాడుతూ... బీమా పాలసీకు గతంలో 15 శాతం పన్ను వసూలు చేస్తుండగా జీఎస్టీతో 18 శాతంగా మార్చారని తెలిపారు. ఇది సరైన విధానం కాదని విమర్శించారు.

పురసై వాక్కంలోని ఎల్ఐసీ కార్యాలయం ఎదుట కూడా సుమారు 50 మంది ఏజెంట్లు ధర్నా చేశారు.

## విధులు నిర్లక్ష్యం చేసిన వైద్యులపై చర్యలు

### మంత్రి ప్రతాప్ జెనా

కటక్ : ఆసుపత్రుల్లో ఉన్న వైద్యులు విధుల్లో నిర్లక్ష్యం చేస్తే వారిపై చర్యలు తీసుకుంటామని ఆరోగ్యశాఖ మంత్రి ప్రతాప్ జెనా తెలిపారు.

ఆయన కటక్‌లో మీడియాతో మాట్లాడుతూ పెద్దాసుపత్రిలో చికిత్స పొందు తున్న మాజీ ఆరోగ్య మంత్రి ముస్తాపీజ్ అహ్మ ద్‌ను పరామర్శించేందుకు వెళ్లానన్నారు. అక్కడ ఏడుగురు వైద్యులు హాజరుకానట్లు వెలుగులోకి వచ్చిందని, వారికి నోటీసులు జారీ చేశామన్నారు. త్వరలో వైద్యులపై నిఘా పెంచేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేపడతామని పేర్కొన్నారు.


## 22నుంచి రాష్ట్రస్థాయి చదరంగం పోటీలు

బెంగళూరు : యునైటెడ్ కర్ణాక చెస్ సంస్థ సహకారంతో బెంగళూరు గ్రామీణ జిల్లా చెస్ సంస్థ ఈనెల 22 నుంచి రాష్ట్రస్థాయి ఓపెన్ ఫిడేరేటింగ్, బ్లిడ్జ్ చెస్ పోటీలను నిర్వహిస్తోంది. వచ్చే నెలలో జరగనున్న జాతీయ చదరంగం పోటీలకు రాష్ట్ర జట్టు ఎంపికలుగా ఈ పోటీలు ప్రత్యేకత సంతరించుకొన్నాయి. రెండ్రోజుల పాటు నగరంలో జరిగే ఈ పోటీల్లో పాల్గొనేందుకు ఆసక్తిగల వారు ఈనెల 18లోగా తమ పేర్లను నమోదు చేసు కోవాలని నిర్వాహకులు తెలిపారు. మరిన్ని వివరాలకు సంస్థ గౌరవ కార్యదర్శి చిదానంద 9663405589ను సంప్రదించవచ్చు.

## నీట్ తాత్కాలిక జాబితా వెల్లడి

బెంగళూరు : జాతీయ ప్రవేశ, అర్హత పరీక్ష(నీట్) రాష్ట్ర పరిధి తాత్కాలిక జాబితాను విడుదల చేశారు. కర్ణాటక పరీక్ష ప్రాధికార(కేఈఏ) ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ జాబితా ఇదే సంస్థ అధికారిక అంతర్జాలంలో పొందుపరిచారు. 2017-18 ఏడాది వైద్య విద్యా కోర్సుల డిగ్రీ స్థాయి ప్రవేశాలకు మే 7న నీట్ నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా 85వేలకు పైగా విద్యార్థులు ఈ పరీక్ష రాశారు. జాతీయ స్థాయి ర్యాంకుల ద్వారా 15శాతం, రాష్ట్ర స్థాయి ర్యాంకులకు 85 శాతం సీట్లను భర్తీ చేస్తారు. రాష్ట్ర జాబితాను 2006 ఉమ్మడి ప్రవేశ పరీక్ష(సీఈటీ) నిబంధనల మేరకు రూపొందించినట్లు కేఈఏ అధికారులు తెలిపారు. ఆదివారం ఎంబీఏ, ఎంసీఏ ప్రవేశాలకు పీజీసీఈటీ, ల్యాటరల్ ఎంట్రీ ద్వారా ఇంజినీరింగ్ ప్రవేశాలకు డీసీఈటీ, జిల్లా న్యాయమూర్తుల నియామకాల ప్రిలిమ్స్ పరీక్షను కేఈఏ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎటువంటి అడ్డంకులు లేకుండా ఈ పరీక్షలను సజావుగా జరిపినట్లు అధికారులు చెప్పారు.


## కొల్లూరును ముంచెత్తిన వర్షం



బెంగళూరు : నైరుతి రుతుపవనాలు బలహీనపడ్డాయి. ఇవి పుంజుకుంటేనే రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఉత్తర మధ్య కర్ణాటకలో బలహీనపడటంతో వర్షాలు తగ్గుముఖం పట్టాయి. తీర ప్రాంతంలో బలంగా ఉన్నందున ప్రముఖ యాత్రా క్షేత్రం కొల్లూరులో ఏకంగా 25 సెంటీమీటర్ల వర్షం కురిసింది. రాజధాని నగరానికి అందిన సమాచారం ప్రకారం..... గేరుసొప్ప-13, సిద్ధాపుర-10, మంకి, యల్లాపుర-9, శిరాళి, సిద్ధాపుర, తాళగుప్ప-7, కోట, కద్ర, కార్కళ, ఆగుంబె-6, హొన్నావర, శికారిపుర, కుమటా-5, అంకోలా, బనవాసి, సుళ్య-4, మంచికెరి, లోండా, బెళగావి-3, మూడిబిద్రె, ధర్మస్థల, కార్వారలో రెండు సెంటీమీటర్లు, ఇతర ప్రాంతాల్లో తేలికపాటి వర్షం కురిసినట్లు తెలిసింది. తీర ప్రాంతంలో రాబోయే రెండు రోజుల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు ప్రాంతీయ వాతావరణ శాఖ తెలిపింది.

## త్వరలో ఉదయ్ ఎక్స్‌ప్రెస్ ప్రారంభం

### రైల్వే మంత్రి సురేశ్ ప్రభు



కోయంబత్తూరు : కేంద్ర రైల్వే మంత్రి సురేశ్ ప్రభు కోయంబత్తూరులో పలు కార్యక్రమాలలో పాల్గొన్నారు. కోయంబత్తూరు జంక్షన్, తుడియలూరు, పెరియ నాయకన్ పాలెయం, తిరుపూరు స్టేషన్‌లలో ప్రయాణికుల సౌకర్యార్థం చేపట్టిన పనులను ప్రారంభించారు. ఇంకా చేపట్టాల్సిన పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి ఎస్పీ వేలుమణి, పార్లమెంటు సభ్యులు హాజరయ్యారు. అనంతరం రైల్వే మంత్రి మాట్లాడుతూ కోయంబత్తూరు నుంచి కేఎస్ఆర్ బెంగళూరుకి రాత్రి సమయంలో పయనించే ఉదయ్ ఎక్స్‌ప్రెస్‌కు ప్రణాళిక తయారుచేయాలని అధికారులను ఆదేశించారు. ప్రణాళిక అందిన తర్వాత పరిశీలించి త్వరలోనే రైలును అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. రాష్ట్రానికి కావాల్సిన వనరుల గురించి పార్లమెంటు సభ్యులు చూపిస్తున్న ఆదరణను ఆయన స్వాగతించారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి సహాయ సహకారాలు అందితే రైల్వే శాఖ కూడా త్వరితగతిన పనులు పూర్తిచేస్తుందని హామీ ఇచ్చారు. ఐసీఎఫ్‌లో 500 అధునాతన బోగీల తయారీకి సన్నాహాలు జరుగుతున్నాయన్నారు. రైల్వే స్టేషన్‌లలో ప్రయాణికుల సౌకర్యార్థం బయోటాయిలెట్లు, ఎస్కలేటర్లు, లిఫ్టులు, వేచి ఉండే గదులు, వైఫై సర్వీసులు వంటివి అందుబాటులోకి తేవ్వడానికి తీవ్రంగా ప్రయత్నిస్తున్నామని ఆయన వివరించారు. ఇప్పటికే 140 వైఫై సర్వీసులను పలు స్టేషన్‌లో అమర్చామని, త్వరలోనే అన్ని స్టేషన్లకు విస్తరిస్తామన్నారు. కార్యక్రమానికి హాజరైన సీఎస్సార్ లక్ష్మి మిషన్ వర్క్స్ సంస్థని ప్రత్యేకంగా అభినందించారు. ఈ సంస్థ ద్వారానే పెరియనాయకన్ పాలెయం రైల్వేస్టేషన్ పునరుద్ధరణ పనులు జరిగాయని మంత్రి ప్రభు చెప్పారు. ప్రస్తుతం తమిళనాడులో అధికారంలో ఉన్న ప్రభుత్వం లక్ష్మి మిషన్ వర్క్స్‌తో కలిసి పనులకయ్యే వ్యయాన్ని వెచ్చిస్తోందన్నారు. కోయంబత్తూరు స్టేషన్‌లో 1ఏ ప్లాట్ ఫారం వద్ద స్కైవాక్, ఎస్కలేటర్‌ను ఆయన ప్రారంభించారు. ఇది దివ్యాంగులకు ఉపయోగంగా ఉంటుందని, దీనికి రూ. 2.1 కోట్లు ఖర్చయిందన్నారు. ఈ ఎస్కలేటరులో గంటకి 9000 మంది వెళ్లే వీలుంటుందన్నారు. యాప్ బేస్డ్ క్యాబ్ సర్వీసును ఆయన ప్రారంభించారు. స్టేషన్ ఎదుట రూ.75 లక్షలతో చేపడుతున్న అభివ ృద్ధి పనులకు, మల్టీ స్థాయి, ద్విచక్ర వాహన పార్కింగుకు పనులకు శంకుస్థాపన చేశారు. ప్రస్తుతం రెండు వైపులా రోజుకు సగటున 900 కార్లు, 1,115 ద్విచక్ర వాహనాలు పార్కింగు చేసుకునే సౌలభ్యం ఉందన్నారు. తాజాగా చేపడుతున్న నూతన నిర్మాణంతో రెండు అంతస్థుల బహుళ పార్కింగులు సిద్ధమవుతాయని, రూ. 2.29 కోట్ల మేరకు వ్యయం అవుతుందని, అదనంగా మరో వెయ్యి వరకు వాహనాలు పార్కింగు చేసుకునే వీలు కలుగుతుందన్నారు. అనంతరం తుడియలూరులో ప్రయోగాత్మకంగా కోయంబత్తూరు- మేట్టుపాలెయం, మేట్టుపాలెయం-కోయంబత్తూరు ప్యాసింజరు రైళ్లను నిలిపే కార్యక్రమాన్ని కూడా ఆయన ప్రారంభించారు. పెరియనాయకన్ పాలెయం నూతన స్టేషను భవనానికి ప్రారంభోత్సవం చేశారు. తిరుపూరు స్టేషనులో ప్రయాణికులు వేచి ఉండే హాలు, లిఫ్టులు ప్రారంభించారు. అన్ని పనులకు మొదటి నుంచి సహకరించిన వానతి శ్రీనివాసన్‌ను మంత్రి ప్రత్యేకంగా అభినందించారు.

మొదటి పేజీ తరువాయి

## స్టాక్‌మార్కెట్లకు జీఎస్‌టీ కళ

గా కొనసాగుతోంది.

ఇక జీఎస్‌టీతో ఐటీసీ షేర్లు జోరుగా పెరిగాయి. ఐటీసీ ప్రముఖంగా తయారుచేసే సిగరెట్లపై ఎక్సైజ్, అదనపు ఎక్సైజ్ పన్నును తొలగించడంతో ఐటీసీ షేర్లు లాభాల బాట పట్టాయి. ఒక్కో షేరు విలువ 6.08 శాతం వరకు పెరిగింది. ఇక, మహింద్రా అండ్ మహింద్రా షేరు కూడా 2శాతం వరకు పెరిగింది.

## జస్టిస్ కర్ణన్‌కు సుప్రీంకోర్టులో చుక్కెదురు

కోరుతూ జస్టిస్ కర్ణన్ వేసిన పిటిషన్‌ను త్వరగా విచారించేందుకు సుప్రీంకోర్టు తిరస్కరించింది. తీర్పుపై లిఖితపూర్వకంగా గాక, నేరుగా అభ్యర్థించడాన్ని అంగీకరించబోం. అభ్యర్థనను తిరస్కరిస్తున్నాం అని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జేఎస్ ఖేహర్‌తో కూడిన ధర్మాసనం స్పష్టం చేసింది.

కోర్టు ధిక్కార కేసులో జస్టిస్ కర్ణన్‌కు ఆరు నెలల పాటు జైలు శిక్ష విధిస్తూ.. మే 9న సుప్రీంకోర్టు తీర్పునిచ్చిన విషయం తెలిసిందే. అయితే న్యాయస్థానం తీర్పు చెప్పిన కొద్ది గంటలకే జస్టిస్ కర్ణన్ అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. ఆయన కోసం తమిళనాడు, కోల్‌కతా పోలీసులు గాలించినా ఆచూకీ లభించలేదు. చివరకు కొయంబత్తూర్‌లో ఉన్నట్లు గుర్తించిన బంగాల్ పోలీసులు గత నెల 20న ఆయన్ని అరెస్టు చేశారు. ఆ తర్వాత ఆయనకు వైద్య పరీక్షలు నిర్వహించి జైలుకు తరలించారు.

అయితే కోర్టు ధిక్కార కేసులో తనకు బెయిల్ ఇవ్వాలని, తీర్పుపై న్యాయస్థానం తన ఆదేశాలను పునఃపరిశీలించాలని కోరుతూ జస్టిస్ కర్ణన్ పిటిషన్ వేశారు. అయితే ఈ పిటిషన్‌ను త్వరగా విచారించాలని కోరగా.. న్యాయస్థానం అందుకు తిరస్కరించింది.

## ఆగస్టు వరకు నాన్-జీఎస్టీ ధరల్లోనే

శాతం స్థానాన్ని ఆక్రమించుకున్నాయి. సాధారణంగా మార్కెట్ ఇన్వెంటరీ రెండు నెలలకు ఉందని, ఆగస్టు నుంచి పాక్షికంగా కొత్త ధరలను అమల్లోకి తీసుకొచ్చి, సెప్టెంబర్ నుంచి పోస్టు-జీఎస్టీ ధరలను ఫార్మసీలు అమల్లోకి తీసుకొస్తాయని అంచనావేస్తున్నట్టు ఓ ఫార్మాస్యూటికల్ రీసెర్చ్ సంస్థ డైరెక్టర్ అమీష మసురేకర్ చెప్పారు.

## కల్తీదారులను నిర్ధాక్షిణ్యంగా అణచివేయండి

కావాలన్నా చేద్దాం..కానీ రాష్ట్రంలో ఈ కల్తీ మాత్రం ఉండకూడదు. ఈ దందాలను సమూలంగా తుడిచిపెట్టాలి. యుద్ధానికి పోలీస్ యంత్రాంగాన్ని పూర్తిస్థాయిలో సిద్ధం చేయండి. ప్రభుత్వ ఉద్దేశాన్ని చేరవేయండి. కల్తీలకు పాల్పడేవారిని పట్టుకుని కేసులు పెట్టే వారిని ప్రోత్సహించేందుకు కూడా నిర్ణయించాం. వారికి ఇంక్రిమెంట్లు, ఇన్సెంటివ్‌లు ఇద్దాం. మొత్తంగా నకిలీలను నూటికి నూరుపాళ్లు అరికట్టడానికి ఎలాంటి వ్యూహం అనుసరించాలో ఒకటి రెండు రోజుల్లో పక్కా ప్రణాళిక తయారు చేయండి అని ముఖ్యమంత్రి నిర్దేశం చేశారు.

పోలీస్ పనితీరు భేష్..

రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులు గొప్ప పాత్రను నిర్వహిస్తున్నారని సీఎం మెచ్చుకున్నారు. షీ టీంలకు కూడా ఎంతో పేరు వచ్చిందన్నారు. ప్రజల్లో తాము భద్రంగా, సురక్షితంగా ఉన్న భావన నెలకొన్నదని చెప్పారు. దేశ వ్యాప్తంగా కూడా తెలంగాణ పోలీసులకు మంచి పేరు వచ్చిందని అన్నారు. ఉమ్మడిరాష్ట్రంలో పోలీసు శాఖను నిర్లక్ష్యం చేశారని, కనీసం నిర్వహణ ఖర్చులు కూడా ఇవ్వకుండా గాలికొదిలేశారని అన్నారు. పోలీస్ కార్యాలయాలు శిథిలావస్థలో ఉన్నా పట్టించుకోలేదు. వాహనాలు లేకున్నా కొనివ్వలేదు. పోలీస్ సిబ్బంది చెట్ల కింద విధులు నిర్వహించే దుస్థితి కల్పించారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత ప్రభుత్వం శాంతిభద్రతల పర్యవేక్షణకు అధిక ప్రాధాన్యతనిచ్చింది. ఎక్కువ నిధులు వెచ్చించింది. దాని ఫలితం ఇవ్వాళ ప్రజలు అనుభవిస్తున్నారు. రాష్ట్రంలో నేరాలు అదుపులోకి వచ్చాయి. పోలీసులు కేవలం శాంతిభద్రతల విధులకే కాకుండా పేకాట, గుడుంబా లాంటి దుర్వ్యసనాలను అరికట్టడంలో ప్రధానపాత్ర పోషించారని, మరోవైపు హరితహారం వంటి సమాజహిత కార్యక్రమాల్లో కూడా చురుగ్గా పాలుపంచుకున్నారని పేర్కొన్నారు.

ఏడేండ్ల కార్యాచరణ రూపొందించండి..

పోలీసు అధికారులు తమ పరిధిలో పోలీసు వ్యవస్థను ఎలా తీర్చిదిద్దుకోవాలనే విషయంలో దీర్ఘకాల ప్రణాళిక రచించుకోవాలని సీఎం సూచించారు. ఏడేండ్ల కోసం కార్యాచరణ రూపొందించాలి. వివిధ జోన్లు, రేంజ్‌లలో పరిస్థితి ఇప్పుడు ఎలా ఉంది.. ఏడేండ్ల తర్వాత ఎలా ఉండాలి అనే విషయాల్లో స్పష్టత రావాలి. సిబ్బంది, వాహనాలు, కార్యాలయాలు, క్వార్టర్లు, ఇలా అన్ని విషయాల్లో కూడా కార్యాచరణ ప్రణాళిక తయారు చేయాలి అని ముఖ్యమంత్రి చెప్పారు. ఎస్సీ, ఎస్టీ కేసులు, అత్యాచారం లాంటి కేసుల్లో బాధితులకు తక్షణ ఆర్థిక సాయం అందించాల్సి ఉంది. ఇలాంటి సందర్భాల్లో ఎలాంటి జాప్యం జరుగొద్దు. పోలీసు శాఖ నుంచి ప్రతిపాదనలు రాగానే కలెక్టర్లు డబ్బులు వెంటనే విడుదల చేయాలి. బాధితులకు తక్షణ ఆర్థిక సాయం అందడం వల్ల కొంత ఉపశమనం పొందుతారు అని కేసీఆర్ అన్నారు. విధి నిర్వహణలో ఏమైనా ఇబ్బందులు ఎదుర్కొంటుంటే వాటిని ప్రభుత్వం దృష్టికి తెస్తే. వాటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.. పోలీస్ ఉన్నతాధికారుల వద్ద అత్యవసర పనుల కోసం ఖర్చు పెట్టడానికి కొన్ని నిధులు అందుబాటులో ఉంచుతామని చెప్పారు.. ఈ సమావేశంలో డీజీపీతో పాటు హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ పోలీస్ కమిషనర్లు మహేందర్‌రెడ్డి, సందీప్ శాండిల్య, మహేశ్ భగవత్, హైదరాబాద్ రేంజ్ ఐజీ స్టీఫెన్ రవీంద్ర, వరంగల్ రేంజ్ ఐజీ నాగిరెడ్డి, ఇంటెలిజెన్స్ ఐజీ నవీన్ చంద్, సెక్యూరిటీ ఐజీ ఎస్‌కే సింగ్, రాజ్యసభ సభ్యుడు కే కేశవరావు, సీఎంఓ అధికారులు పాల్గొన్నారు.


కల్తీల నిరోధానికి ప్రత్యేక సెల్

రాష్ట్రంలో కల్తీల నిరోధానికి ప్రభుత్వం పోలీసుశాఖ ద్వారా ప్రత్యేక సెల్‌ను ఏర్పాటు చేసింది. ఆహారం, విత్తనాలు, ఇతర కల్తీలకు సంబంధించిన విషయంపై ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు ఆదివారం పోలీసుశాఖ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి పకడ్బందీ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో కల్తీల నిరోధానికి ప్రత్యేక సెల్‌ను ఏర్పాటు చేశారు.

## కులాలు, వృత్తిదారులకు ప్రభుత్వం అండ

విద్యనందించేందుకు శ్రీసగర విద్యానిధి సంఘం చేస్తున్న కృషి అభినందనీయమని నిర్వాహకులను అభినందించారు. తెలంగాణ రాష్ట్ర సలహాదారులు డా.కె.వి.రమణాచారీ మాట్లాడుతూ.. మహాభారతంలో భగీరథుడికి పూర్వీకులు సగరులని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఇటీవల జరిగిన సివిల్స్‌లో ర్యాంక్ సాధించిన స్నేహలతను ఆయన అభినందించారు. తెలంగాణ రాష్ట్ర ఖజానా, లెక్కల శాఖ సంచాలకులు కె.సీతారామంద్రమూర్తి, కార్పొరేటర్ మమతా గుప్తా, మాజీ సమాచార హక్కు చట్టం ముఖ్య కమిషనర్ ఎం.రతన్, రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులు వకుళాభరణం కృష్ణమోహన్ పాల్గొన్నారు. సంఘం ప్రధాన కార్యదర్శి ఛాతిరి వెంకట్రావ్ సాగర్, కోశాధికారి బి.వి.రవికాంత్ సాగర్, ఉపాధ్యక్షులు కొల్లూరి వసంతరావు, చాతిరి బాబురావు, కానాపురం రఘు, సంయుక్త కార్యదర్శులు దుద్దాల శ్రవణ్, తండెడపల్లి శ్రీధర్, కోశాధికారి-2 కొండల అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

## ఠాకూర్ హరనాథ్ జయంత్యుత్సవం



బ్రహ్మపుర : స్థానిక డైమండ్ ట్యాంకు రోడ్డులోని కుసుమ హరనాథ మందిరంలో ఠాకూర్ హరనాథ్ 152వ జయంత్యుత్సవాలు ఘనంగా జరిగాయి. మందిరం ఆవరణలో ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకూ పన్నెండు గంటల నామయజ్ఞం జరిగింది. మధ్యాహ్నం అన్నదానం ఏర్పాటైంది.

సాయంత్రం మందిరం ఆవరణలో కుసుమ హరనాథ కల్యాణోత్సవం కమనీయంగా సాగింది. రాత్రి దివ్య హారతితో వేడుకలు ముగిశాయి కుసుమ హరనాథ భక్త సమితి ఆధ్వర్యంలో ఏర్పాటైన వేడుకల్లో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# విజయభాను

## సంపాదకీయం

### సంయమనం పాటించాలి

2002 మార్చిలో చైనా అధ్యక్షుడు, 2013 మేలో చైనా ప్రధాని భారత్ పర్యటన సందర్భంగా టిబెటన్ల ఆత్మబలి దానాలు, ఆందోళనలు జరిగినప్పటి నుంచి భారత్‌పై చైనా గుర్రుగా ఉన్నది. అంతకన్నా ముఖ్యంగా భారత్ పూర్తిగా అమెరికా శిబిరంలో చేరిపోయిట్లుగా వ్యవహరించటం కూడా చైనాకు మింగుడుపడటం లేదు. ఈ నేపథ్యంలోంచే చైనా భారత్‌పట్ల పూర్తిగాశత్రువైఖరి ప్రదర్శిస్తూ అయినదానికి, కానిదానికి కయ్యానికి దిగుతున్నది. అయినప్పటికీ ప్రస్తుత జాతీయ, అంతర్జాతీయ పరిణామాలు, పరిస్థితుల నేపథ్యంలో భారత్ సామరస్యపూర్వకంగానే చైనాతో వివాదాలను పరిష్క రించుకో వాలని భావిస్తున్నది. చైనా కూడా ఇందుకు అనుగుణంగా స్పందించాలె. కొంతకాలంగా భారత్‌పై కారాలు మిరియాలు నూరుతున్న చైనా మోదీ అమెరికా పర్యటన నేపథ్యంలో నిప్పులు గక్కింది. నాథు లా పాస్ మార్గాన్ని మూసివేసి ఏకంగా మానస సరోవర్ యాత్రికులను అడ్డుకొని భారత్‌పై అక్కసును వెళ్ళగక్కింది. సిక్కిం సరిహద్దుల్లో రోడ్డు నిర్మాణాన్ని భారత్ అడ్డుకుంటున్నందుకే తాము నాథులా పాస్ మార్గం గుండా సాగే యాత్రికులను అడ్డుకోవాల్సి వచ్చిందని సాకులు చెబుతున్నది. గతంలో ఇరుదేశాలు చేసుకున్న ఒప్పందం కారణంగా ఆ మార్గాన్ని తెరిచినా తాజా పరిణామాల నేపథ్యంలో నాథు లా పాస్ మార్గాన్ని మూసివేయక తప్పలేదని చెప్పుకుంటున్నది. ప్రధానంగా దలైలామాను అరుణాచల్‌ప్రదేశ్‌లో ప్రభుత్వ అతిథిగా పర్యటించటానికి అనుమతించినప్పటి నుంచి చైనా భారత్‌పై కక్షగట్టినట్లుగా వ్యవహరిస్తున్నది. దీనికితోడు అమెరికా పర్యటనలో ప్రధాని నరేంద్రమోదీ-ట్రంప్ మధ్య చైనా, పసిఫిక్ మహాసముద్ర భద్రత అంశాలు చర్చలోకి రావడంతో ఆగ్రహంగా ఉన్నది. అలాగే టెర్రరిస్టు కార్యకలాపాల పట్ల పాకిస్థాన్‌ను హెచ్చరించటాన్ని కూడా చైనా జీర్ణించుకోలేకపోతున్నది. జాతీయ అంతర్జాతీయ పరిణామాలు ఎలా ఉన్నా అతిపెద్ద జనాభాతో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న భారత్-చైనా దేశాల మధ్య సరిహద్దు వివాదం మంచిది కాదు. ఆధిపత్య పోరు ఇరు దేశాలకూ నష్టదాయకమైనదని గుర్తించకపోవటం విషాదం. సమస్యలు ఏమున్నా ప్రజల విశ్వాసాలు గాయపర్చే రీతిలో మానస సరోవర్ యాత్రికులు ప్రయాణిస్తున్న నాథు లా పాస్ మార్గాన్ని చైనా మూసి వేయటం గర్హనీయం.

నిజానికి మానస సరోవర్ యాత్ర మొదటి నుంచీ లిపులేఖ్ ప్రాంతం మీదుగా జరిగేది. అయితే 2003లో వచ్చిన ఉత్తరాఖండ్ వరదల తర్వాత ఆ మార్గం పూర్తిగా దెబ్బతిన్నది. ఇప్పుడు కూడా ఆ ప్రాంతం గుండా యాత్ర సాగుతున్నా ఎత్తయిన పర్వతాలు దాటుకుంటూ వెళ్లడం ఎంతో ప్రయాస. రెండేళ్ల కిందట చైనా అధ్యక్షుడు శిఖరాగ్ర చర్చల కోసం భారత్ వచ్చినప్పుడు కైలాస్ మానస సరోవర్ వెళ్లేందుకు నాథులా మార్గాన్ని తెరువడానికి అంగీకరించారు. ఈ నేపథ్యంలోనే 2006లో వాణిజ్య కార్యకలాపాల కోసం మొదటిసారి తెరిచారు. లిపులేఖ్‌తో పోలిస్తే ఇది చాలా సురక్షితమైనది. నాథులా నుంచి కైలాస్ వరకూ ఉన్న సుమారు రెండువేల కిలోమీటర్ల దూరాన్ని మూడు రోజుల్లోనే చేరుకోవచ్చు. చైనా కల్పించిన సౌకర్యాలు, సేద తీరటానికి అనువైన పరిస్థితుల కారణంగా ఎక్కువమంది యాత్రికులు ఈ మార్గం నుంచి వెళ్లటానికే ఇష్టపడుతారు. చైనా ఇలాంటి పరిస్థితులను ఆసరాగా చేసుకొని భారత్‌ను దారికి తెచ్చుకోవాలనుకోవటం సమర్థనీయం కాదు.

భారత్, చైనా మధ్య సరిహద్దుకు ఆధారమైన మెక్‌మోహన్ విషయంలో మొదటినుంచీ అసంతృప్తిగా ఉన్న చైనా సందర్భం వచ్చినప్పుడల్లా దాన్ని ముందుకు తేవటం పరిపాటి అయింది. ఇప్పుడు సిక్కిం సరిహద్దు సమీపంలో నిర్మిస్తున్న రోడ్డుపై భారత్ అభ్యంతరం వ్యక్తం చేయటంతో చైనాకు అహం దెబ్బతిన్నది. దీంతో సిక్కిం భూభాగమే చారిత్రకంగా తమదని, దాని పేరు చరిత్రలో ఝొ అని వాదిస్తూ సరిహద్దు సమస్యను మరింత జటిలం చేస్తున్నది. మొత్తంగా భారత్-చైనా మధ్య జమ్ము కశ్మీర్‌నుంచి అరుణాచల్‌ప్రదేశ్ దాకా ఉన్న 3,488 కిలోమీటర్ల పొడవైన సరిహద్దు ప్రాంతాన్ని ఉద్రిక్తంగా మారుస్తున్నది. ముఖ్యంగా సిక్కిం రాష్ట్రంలో ఉన్న 220 కిలోమీటర్ల సరిహద్దు ప్రాంతమంతా చైనా చర్యల వల్ల యుద్ధభూమిని తలపిస్తున్నది. చైనా సైనికులు భారత భూభాగంలోకి చొచ్చుకు వచ్చి బంకర్లను ధ్వంసం చేశారు. భారత సైనికులే తమ భూభాగంలోకి చొచ్చుకువచ్చారని నిందలు మోపుతూ తన దుందుడుకు చర్యలను సమర్థించుకోజూస్తున్నది.

అయినప్పటికీ ప్రస్తుత జాతీయ, అంతర్జాతీయ పరిణామాలు, పరిస్థితుల నేపథ్యంలో భారత్ సామరస్యపూర్వకంగానే చైనాతో వివాదాలను పరిష్క రించుకోవాలని భావిస్తున్నది.

## డ్రగ్స్ వ్యవహారంపై తెలంగాణ సర్కార్ సీరియస్

### ఇద్దరు అధికారులతో సిట్ ఏర్పాటు



హైదరాబాద్ : నగరంలో సంచలనం రేపుతున్న డ్రగ్స్ కేసులో నిజానిజాలను తేల్చేందుకు ఇద్దరు అధికారులతో సిట్ ఏర్పాటు చేస్తున్నట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ అకున్ సబర్వాల్ వెల్లడించారు. డ్రగ్స్ కేసులో 11మందిని విచారించామని ఆయన తెలిపారు. డ్రగ్స్ బాధితుల్లో ప్రముఖుల పిల్లలు ఉన్నట్లు తేలిందని, వారి తల్లిదండ్రులను పిలిచి మాట్లాడినట్లు సబర్వాల్ పేర్కొన్నారు. మొత్తం వ్యవహారంపై పూర్తిస్థాయిలో దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. కాగా డ్రగ్స్ కేసుపై తెలంగాణ ప్రభుత్వం సీరియస్‌గా దృష్టి సారించింది. నగరంలో డ్రగ్స్ మూలాలను ఏరిపారేయాలని ఆదేశించింది. పూర్తిస్థాయి దర్యాప్తుకు తక్షణమే సిట్ ఏర్పాటుకు ఆదేశాలు ఇచ్చింది. అలాగే డ్రగ్స్ పంపిణీ దారులు, మధ్యవర్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించింది. మరోవైపు స్కూల్, కాలేజీ విద్యార్థులు డ్రగ్స్ బారినపడటంపై ప్రభుత్వం ఆందోళన వ్యక్తం చేసింది. భవిష్యత్‌లో డ్రగ్స్ ఆనవాల్లు కనిపించకూడదని, కేసులో ఎవరి ప్రమేయం ఉన్నా వదలొద్దని ప్రభుత్వం స్పష్టం చేసింది. మరోవైపు డ్రగ్స్ కేసులో అరెస్ట్ చేసిన ముగ్గురు నిందితులను సోమవారం నాంపల్లి కోర్టులో హాజరు పరిచారు. వారికి న్యాయస్థానం 14రోజుల పాటు రిమాండ్ విధించింది. కాగా నిందితుల విచారణలో అనేక సంచలనాత్మక అంశాలు వెలుగుచూశాయి. అనేక మంది బడా ఉద్యోగులు, సినీ నిర్మాతలు, పలు కాలేజీలు, స్కూళ్ల విద్యార్థులు డ్రగ్స్ సరఫరాదారులకు కస్టమర్లుగా ఉండటం అధికారులను విస్తుబోయేలా చేసింది.

## భారత మహిళా క్రికెటర్.. అతన్ని తెగ కాపీ కొట్టేది!




సంగ్లీ: భారత మహిళా క్రికెట్ జట్టు ఓపెనర్ స్మృతి మంధన పేరు ఇప్పుడు మార్మోగుతోంది. ఇటీవల వరల్డ్ కప్‌లో సెంచరీ బాదిన ఈ అమ్మాయిని భారత లెజండ్ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్ సైతం ప్రశంసల్లో ముంచెత్తారు.. స్మృతి చిన్నప్పుడు తన ఫేవరెట్ క్రికెటర్ కుమార సంగక్కర తెగ కాపీ కొట్టేదట. అతని ప్రతి బ్యాటింగ్ స్టైల్‌ను నకలు చేసేందుకు ఆమె ప్రయత్నించడంతో కోచ్ కొన్నిసార్లు తలంటాల్సి వచ్చిందట. ఈ విషయాన్ని ఆమె చిన్ననాటి కోచ్ అనంత్ తంబ్వేకర్ తెలిపారు. స్మృతికి చిన్నప్పుడే క్రికెట్ మీద ఇష్టం ఏర్పడింది. దీంతో తన సోదరులతో కలిసి ఆమె కూడా అనంత్ తంబ్వేకర్ కోచింగ్ అకాడమీలో చేరింది.

'స్మృతి చిన్నప్పటినుంచి చాలా హుషారుగా ఉండేది. అదేసమయంలో నెట్స్‌లో మాత్రం చాలా క్రమశిక్షణతో మెలిగేది. ఒక షాట్ ఆడటంలో కచ్చితత్వం సాధించేవరకు ఆమె నెట్స్‌ను వదిలిపెట్టేది కాదు. నెట్స్‌లో తను ఎప్పుడూ శ్రీలంక బ్యాట్స్‌మన్ సంగక్కరను కాపీ కొట్టడానికి ప్రయత్నించేది. దీంతో కొన్నిసార్లు నేను ఆమెను తిట్టేవాడిని. అలా కాపీ కొట్టడం సరికాదని చెప్పేవాడిని' అని అనంత్ తెలిపారు.

20 ఏళ్ల స్మృతి వరల్డ్ కప్‌లో భాగంగా గత గురువారం వెస్టిండీస్‌తో జరిగిన మ్యాచ్‌లో తన రెండో సెంచరీని సాధించిన సంగతి తెలిసిందే.

## రామయ్యకు సువర్ణ పుష్పార్చన

భద్రాచలం: భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారికి సువర్ణపుష్పార్చనను వైభవంగా నిర్వహించారు. ఆదివారంను పురష్కరించుకొని తొలుత అంతరాలయంలో మూలవరులకు అభిషేకం, అనంతరం సువర్ణ పుష్పార్చనను గావించారు. ఆ తదుపరి బేడా మండపంలో నిత్య కల్యాణోత్సవంను కన్నులపండువగా జరిపారు. వేడుకలో భాగంగా ఆలయ ప్రాంగణంలోని భద్రుని మండపంలో స్వామి వారికి స్నపన తిరుమంజనం నిర్వహించారు. గరగుడిలో స్వామి వారికి సుప్రభాత సేవ, సేవా కాలం, ఆరాధన తదితర పూజలు చేశారు.

పవిత్ర గోదావరి నది నుంచి అర్చకులు, ఆస్థాన విద్యాంశుల మంగళవాయిద్యాల నడుమ తీసుకొచ్చిన గోదావరి పుణ్య జలాలతో భద్రునిగుడి లో స్వామి వారిపాదుకుల వద్ద అభిషేకం నిర్వహించారు. శ్రీసీతారామచంద్రస్వామి వారి మూర్తులకు అంతరాలయంలో పూజలు నిర్వహించిన అనంతరం ప్రత్యేక పల్లకిపై మేళతాళాల నడుమ గరగుడి నుంచి ఊరేగింపుగా తీసుకొచ్చారు. ఆలయ ప్రాకార మండపంలో ఆశీనులు చేసిన స్వామివారికి ముందుగా విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనం చేశారు. శ్రీసీతారాముల వారికి ప్రత్యేక పూజలు జరిపించారు. స్వామి వారికి కంకణధారణ, యజ్ఞోపవేత ధారణ, అమ్మవారికి కంకణధారణ, యోత్రధారణ గావించారు. కల్యాణంలో పాల్గొన్న భక్తుల గోత్రనామాలను స్వామి వారికి విన్నవించారు. అనంతరం వేద పండితుల వేద మంత్రోచ్చరణల మధ్య అర్చకులు అత్యంత వైభవోపేతంగా రామయ్యకు నిత్యకల్యాణం జరిపించారు. కల్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులకు స్వామి ప్రసాదాలను అందజేశారు. అదే విధంగా అంతరాలయంలో స్వామి వారి దర్శనం కల్పించారు.

## సీఎంను వదలని మనీలాండరింగ్ కేసు

న్యూఢిల్లీ: మనీలాండరింగ్ కేసును ఎదుర్కొంటున్న హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి వీరభద్రసింగ్‌కు ఊరట లభించలేదు. పీఎంఎల్‌ఏ కింద ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ప్రొసీడింగ్స్‌ను కొట్టివేయాలంటూ ఆయన వేసిన పిటిషన్‌ను ఢిల్లీ హైకోర్టు సోమవారంనాడు తోసిపుచ్చింది. ఆదాయానికి మించిన ఆస్తులు ఉన్నాయన్న ఆరోపణలతో 2015 మార్చిలో వీరభద్రసింగ్, ఆయన భార్య, మరో ఏడుగురిపై సీబీఐ ఛార్జిషీటు దాఖలు చేసింది. అదే ఏడాది ఎఫ్ఐఆర్ కూడా నమోదు చేసింది. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కూడా కేసు నమోదు చేసింది.

ఈ కేసును కొట్టివేయాలంటూ వీరభద్ర సింగ్ గత మార్చిలో వేసిన పిటిషన్‌ను కొట్టివేసిన ఢిల్లీ హైకోర్టు...వ్యక్తిగత పూచీకత్తుపై వీరభద్ర సింగ్, ఆయన భార్య సహా నిందితులందరికీ బెయిల్ ఇచ్చేందుకు అంగీకరించింది. తాజాగా తనపై ఉన్న మనీలాండరింగ్ కేసు కొట్టివేయాలంటూ మరోసారి వీరభద్ర సింగ్ వేసిన పిటిషన్‌ను హైకోర్టు తోసిపుచ్చింది.

## సమయం

### దేవ దేవుని అవతరాలు- ప్రాముఖ్యత

**మొదటి అవతారం : శ్రీ మన్నారాయణుని దివ్యరూపం**
**దానిని కేవలం పరమ యోగీంద్రులు మాత్రమే దర్శిస్తారు. ఆయన నాభి కమలం నుండి బ్రహ్మ జన్మించాడు. అతని అవయవాల్లో (బ్రహ్మ) లోకాలు కల్పింపబడ్డాయి.**
**రెండవ అవతారం : వరహావతారం : జగత్ సృష్టి కోసం పాతళంలోని భూమి నెత్తుతూ యచ్ఛేశుడై వరహారూపం ధరించాడు.**
**3వ అవతారం : నారదుడనే దేవర్షియై కర్మనిర్మోచకమయిన వైష్ణవతంత్రం చెప్పాడు.**
**4వ అవతారం : యీ అవతారం ధర్ముని పత్ని అయిన 'మూర్తి'కి నర నారాయణ మహర్షులుగా అవతరించారు.**
**5వ అవతారం : సిద్ధేశ్వరుడయిన కపిలుడు, అసురి అనే బ్రాహ్మణునకు, తత్వ సమూహాన్ని గురించి నిర్ణయం కల సాంఖ్యం ఉపదేశించాడు.**
**6వ అవతారం : అనసూయ యందు అత్రికి కుమారుడై అలర్కునికి, ప్రహ్లాదుడు మొ॥గు వారికి ఆత్మవిద్య బోధించాడు.**
**7వఅవతారంలో ఆకూతి యందు కుచికి జన్మించి యజ్ఞుడనే పేరుతో ప్రసిద్ధుడై దేవతలతో కలసి స్వాయంభువ మన్వంతరం రక్షించాడు.**
**8వ అవతారంలో మేరుదేవిని నాభికి జన్మించి ఉరుక్రముడనే పేరుతో ప్రసిద్ధుడై విద్వాంసులకు పరమ హంస మార్గం ప్రకటించాడు.**
**9వ అవతారంలో మహర్షుల ప్రార్థనలతో పృథుచక్రవర్తియై భూమిని ధేనువుగా చేసే సమస్త వస్తువులు సిరికాడు.**
**10వ అవతారంలో సముద్రాన్ని మథించేటప్పుడు తాబేలు రూపం ధరించి, మంద ర పర్వతాన్ని నేర్పుగా తన వీపు మీద నిలిపారు.**

**(సశేషం)**

...కవితా రచన
శ్రీస్వామి అప్పాజి భగవాన్
సెల్ నెం: 98486 44336

## పంచాంగం

మాసం : ఆషాడం; తిథి: ఏకాదశి రా. 1.03
విశాఖ పూర్తి (24-0) వ.ఉ. 10.32ల 12.17

మంగళవారం
04-07-2017

**మేషం:** ఉపాధ్యాయులకు యాజమాన్యం ఒత్తిడి అధికం. స్త్రీలకు శారీరక రుగ్మతలు, పనివారలతో చికాకులు అధికం. ఉద్యోగస్తులకు అధికారుల తీరు ఎంతో ఆందోళన కలిగిస్తుంది. వాహనం పిల్లలకు ఇవ్వటం క్షేమం కాదు. మీ ప్రసంగాలు శ్రోతలను ఆకట్టుకుంటాయి. ఊహించని పెద్ద ఖర్చు తగిలే ఆస్కారం ఉంది.

**వృషభం:** ఆర్థిక వ్యవహారాల్లో ఎవరినీ అతిగా విశ్వసించవద్దు. సంగీత, సాహిత్య కళాకారులకు మంచి గుర్తింపు లభిస్తుంది. ప్లీడర్లకు తమ క్లయింట్‌లు తీరు ఇబ్బందులకు గురిచేస్తుంది. విద్యార్థులు బజారు తినుబండారాలు భుజించటం వల్ల అస్వస్థతకు లోనవుతారు. స్త్రీలకు టీవీ, కార్యక్రమాల్లో పాల్గొనే అవకాశం లభిస్తుంది.

**మిథునం:** బ్యాంకుల్లో మీ పనుల్లో స్వల్ప ఆటంకాలు ఎదుర్కోవలసి వస్తుంది. వివాదాస్పద విషయాల్లో మీ ప్రమేయం లేకుండా జాగ్రత్త వహించండి. ధనం కంటే ఆత్మగౌరవానికే ప్రాధాన్యం ఇస్తారు. ప్రయాణాల్లో కొంత అసౌకర్యం కలిగినా నెమ్మదిగా సమసిపోతాయి. కోర్టు వ్యవహారాల్లో ప్లీడర్లకు చికాకులను ఎదుర్కొంటారు.

**కర్కాటకం:** ఉపాధ్యాయులకు పై అధికారుల నుంచి సమస్యలు తలెత్తుతాయి. జాగ్రత్త వహించండి. మీ సంతానం విపరీత ధోరణి ఆందోళన కలిగిస్తుంది. మీ కుటుంబీకులతో ఉల్లాసంగా గడుపుతారు. ఉద్యోగస్తులు ఇతర వ్యాపకాలు విడనాడి స్థిరచిత్తంతో పని చేయవలసి ఉంటుంది. గత సంఘటనలు అనుక్షణం జ్ఞప్తికి వస్తాయి.

**సింహం:** బ్యాంకు వ్యవహారాలలో ఒత్తిడి, చికాకులు అధికమవుతాయి. వృత్తి వ్యాపారులకు అన్ని విధాలా కలసిరాగలదు. కుటుంబీకుల ఆరోగ్య విషయంలో శ్రద్ధ వహించవలసి ఉంటుంది. బంధువుల నుండి సమస్యలు తలెత్తుతాయి. విద్యార్థులకు పరిచయాలు, వ్యాపకాలు అధికమవుతాయి. క్రీడాకారులకు ప్రోత్సాహకరం.

**కన్య:** ఆర్థిక, మానసిక సమస్యలకు చక్కని పరిష్కార మార్గం గోచరిస్తుంది. కలిసి వచ్చిన అవకాశాన్ని చక్కగా వినియోగించుకుంటారు. ఉద్యోగ యత్నంలో నిరుద్యోగులకు బిడియం, అభిమానం కూడదు. వృత్తి వ్యాపారులకు అన్న విధాలుగా కలసిరాగలదు. భాగస్వామిక చర్చల్లో మీ ప్రతిపాదనలకు మంచి స్పందన లభిస్తుంది.

**తుల:** వ్యాపారాభివృద్ధికి చేపట్టిన పథకాలు మంచి ఫలితాలనిస్తాయి. సభలు, సమావేశాలలో హుందాగా వ్యవహరించి అందరినీ ఆకట్టుకుంటారు. మంచి మాటలతో ఎదుటివారిని ప్రసన్నం చేసుకోవటానికి యత్నించండి. కలిసివచ్చిన అవకాశాన్ని చక్కగా వినియోగించుకుంటారు. ఆపత్సమయంలో ఆప్తులు అండగా ఉంటారు.

**వృశ్చికం:** బ్యాంకు వ్యవహారాలలో పరిచయం లేని వ్యక్తులతో మితంగా సంభాషించండి. ఎంతటి విపత్కర పరిస్థితులైనా నిబ్బరంగా ఎదుర్కుంటారు. భాగస్వామిక చర్చల్లో మీ ప్రతిపాదనలకు మంచి స్పందన లభిస్తుంది. మీ వాహనం ఇతరులకిచ్చి ఇబ్బందులెదుర్కుంటారు. ఒక స్థిరాస్తి విక్రయంలో పునరాలోచన మంచిది.

**ధనుస్సు:** ప్లీడర్లకు తమ క్లయింట్‌లు తీరు ఇబ్బందులకు గురిచేస్తుంది. వృత్తి వ్యాపారాల్లో ఆటుపోట్లు, పోటీని దీటుగా ఎదుర్కుంటారు. పలుకుబడి, మంచితనం కలిగిన వ్యక్తులతో పరిచయాలేర్పడతాయి. పుణ్యక్షేత్రాల దర్శనం వల్ల మానసిక ప్రశాంతత చేకూరుతుంది. విద్యార్థులు ప్రేమ వ్యవహారాలకు దూరంగా ఉండటం మంచిది.

**మకరం:** బ్యాంకు లోన్లు, పర్మిట్లు మంజూరవుతాయి. బంధువులు మీ నుంచి పెద్ద మొత్తంలో ధన సహాయం ఆర్థిస్తారు. మీ ఉన్నతిని చూసి అసూయపడేవారు అధికమవుతున్నారని గమనించండి. మీ వ్యాపకాలు తగ్గించుకుని కుటుంబ విషయాలపై శ్రద్ధ వహించండి. దూర ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. ఆలయాలను సందర్శిస్తారు.

**కుంభం:** ఎరువులు, మందులు, సుగంధ ద్రవ్య, ఆల్కహాలు వ్యాపారులకు అభివృద్ధి కానవస్తుంది. బ్యాంకు వ్యవహారాలలో చికాకులు తప్పవు. ముఖ్యమైన వ్యవహారాలు గోప్యంగా ఉంచండి. రాజకీయాల్లో వారికి ప్రత్యర్థుల ద్వారా సమస్యలు ఎదుర్కొనకతప్పదు. ఉద్యోగస్తులకు పని ఒత్తిడి, శ్రమాధిక్యత వంటివి తలెత్తుతాయి.

**మీనం:** వాతావరణంలో మార్పుల వలన వ్యవసాయదారులకు నూతన ఉత్సాహం కానరాగలదు. స్త్రీల వాక్ చాతుర్యానికి మంచి గుర్తింపు లభిస్తుంది. సిమెంటు, కలప, ఐరన్, ఇటుక, ఇసుక వ్యాపారులకు పురోభివృద్ధి. నిరుద్యోగులకు లభించిన అవకాశాలు తాత్కాలికమే అయినా సద్వినియోగం చేసుకోవటం మంచిది.

## సంకీర్తన

### లక్ష్మీ పార్వతులు అభయమిచ్చే శ్రావణమాసం



**కార్తీకమాసంలో** ప్రత్యేకతను సంతరించుకుని కనిపిస్తే, శ్రావణమాసంలో మంగళ .. శుక్రవారాలు విశిష్టతను సంతరించుకుని కనిపిస్తాయి. కార్తీకమాసం శివకేశవులకి ఎంత ఇష్టమైనదో, శ్రావణ మాసం లక్ష్మీపార్వతులకి అంత ప్రీతికరమైనది. ఈ మాసంలో గౌరీదేవిని పూజిస్తుంటారు. మంగళ గౌరి ఆరాధనలో భాగంగా నోములు, వ్రతాలు చేస్తుంటారు. సంతాన సౌభాగ్యాలను ఆ తల్లి రక్షిస్తూ ఉంటుందని విశ్వసిస్తుంటారు. శ్రావణ మాసంలో సోమవారం ... మంగళవారం ... శుక్రవారం ... పౌర్ణమి విశిష్టమై నవిగా చెబుతుంటారు. శ్రావణ సోమవారం రోజున చేసిన శివారాధన అద్భుతమైన ఫలితాలను ఇస్తుం దని మహర్షులు చెప్పడం జరిగింది. ఈ రోజున సాక్షాత్తు విష్ణుమూర్తి కూడా శివరాధాన చేస్తాడట. అందువలన ఈ రోజున పరమశివుడిని భక్తితో అభిషేకించిన వారిని ఆయనతో పాటు విష్ణువు కూడా అనుగ్రహిస్తాడని అంటారు. ఇక అమ్మవారిని మంగళ గౌరీ అంటారు కనుక మంగళవారం రోజున అమ్మవారిని పూజిస్తూ 'శ్రావణ మంగళ వారం' నోము నోచుకుంటూ వుంటారు. తమ సౌభాగ్యాన్ని కాపాడమంటూ వివాహిత స్త్రీలు అత్యంత భక్తి శ్రద్ధలతో ఈ నోము నోచుకుంటారు.

**కనకధారా స్తోత్రం:**

సాధారణంగా శుక్రవారాన్ని ఎంతగానో ఇష్టపడే లక్ష్మీదేవి, శ్రావణ మాసంలో వచ్చే శుక్రవారం రోజుని మరింత ఇష్టపడుతుంది. వేంకటేశ్వర స్వామిది 'శ్రవణా నక్షత్రం' ... అందువలన ఈ మాసం అంటే అమ్మవారు ప్రత్యేకమైన అభిమానాన్ని చూపేతుంది. ఈ శ్రావణ మాసపు శుక్రవారం రోజున మహాలక్ష్మిని ఆరాధించడం వలన సకల సంపదలు లభిస్తాయని చెబుతారు. అదే విధంగా గోలక్ష్మి (ఆవు)ని పూజించిన వారికి సమస్త దేవతలను పూజించిన ఫలితం దక్కుతుందని అంటారు. ఈ రోజున అమ్మవారిని భక్తి శ్రద్ధలతో పూజించి... 'కనకధారా స్తోత్రం' చదువుకున్నట్ట యితే, సిరిసంపదలు కలుగుతాయి. ఇక పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారం రోజున అందరూ 'వరలక్ష్మీ వ్రతం' జరుపుకుంటారు. ఈ రోజున ప్రతి ఊరు ... ప్రతి వీధి ... ప్రతి ఇల్లు వ్రతాలతో ... పేరంటాళ్ళతో కళకళలాడుతూ కనిపిస్తుంటాయి. ఈ వ్రతం జరుగుతోన్న ప్రదేశాలకు లక్ష్మీదేవి నేరుగా వస్తుందని అంటారు. ఇక శ్రావణమాసంలో వచ్చే పౌర్ణమికి ఎంతో విశిష్టత వుంది. ఈ 'శ్రావణ పౌర్ణమి' రోజున 'రక్షాబంధన్' పండుగ జరుపుకుం టారు. జ్ఞాన స్వరూపంగా 'హయగ్రీవ స్వామి' ... పరిపూర్ణ అవతారంగా 'శ్రీ కృష్ణుడు' జన్మించింది ఈ మాసంలోనే. దైవ సంబంధమైన ఇన్ని వేడుకలకు వేదికగా నిలిచిన కారణంగానే శ్రావణమాసాన్ని అంతా ఆహ్వానిస్తారు ... ఆరాధిస్తారు.

**శ్రావణ మాస విశిష్టత**

శ్రావణ మాసం అంటే శుభ మాసం. శ్రావణ మాసాన్ని నభో మాసం అని కూడా అంటారు, నభో అంటే ఆకాశం అని అర్థం. ఈ నెలలో వచ్చే సోమవారాలు, మంగళవారాలు, శుక్రవారాలు, శనివారాలు ఎంతో పవిత్రమైనవి. ఈ నెలలో వచ్చే ముఖ్యమైన పర్వదినాలు జంధ్యాల పౌర్ణమి, కృష్ణాష్టమి, పొలాల అమావాస్య, నాగ చతుర్థి ,నాగ పంచమి పుత్రాదా ఏకాదశి ,దామోదర ద్వాదశి ,వరహ జయంతి ఇలా అనేక పండుగలు వస్తాయి. శ్రావణ మాసం చంద్రుడి మాసం కూడా, చంద్రుడు మనఃకారకుడు. అంటే సంపూర్ణముగా మనస్సు మీద ప్రభావము చూపే మాసము. ఈ మాసమం దు రవి సంచరించు నక్షత్రముల ప్రభావము చం ద్రుని మూలకముగా మన మీద ప్రభావం చూపు ను. చంద్రుని చార నుంచి జరగబోవు దుష్ఫలితా లను నివారించుటకు, మంచి కలిగించుటకు, ధర్మాచరణములను పండుగగా ఆచరించడం నియమమైనది.

మనస్సు మీద మంచి ప్రభావము ప్రసరించి పరమార్థము వైపు మనస్సును త్రిప్పుకొని మానసిక శాంతి పొందడానికి, ప్రకృతి వలన కలిగే అస్తవ్యస్త అనారోగ్యముల నుండి తప్పించుకొను టకు, మంచి ఆరోగ్యాన్ని పొందడం కోసం శ్రావణ మాసం లో వచ్చే పండుగలలో నిర్దేశించిన ఆచారా లను పాటించడం ముఖ్యోద్దేశమైనది. ఈ మాసంలో వచ్చే సోమవారాలలో శివ భక్తులు ఉపవాసాలుం టారు. దీక్షతో ఉపవాసం ఉండి, శివుడికి అన్ని రకాల అభిషేకాలు నిర్వహిస్తారు. పార్వతి దేవికి కుంకుమ పూజ చేస్తే ఐదవతనం కలకాలం నిలుస్తుందని భక్తులు ప్రగాఢంగా నమ్ముతారు శ్రావణ మంగళవారం శ్రీ కృష్ణుడు ద్రౌపదీదేవికి, నారద మునీంద్రుడు సావిత్రిదేవికి ఉపదేశించిన మంగళగౌరి వ్రతము ఈ మాసం లో ఆచరించడం ఎంతో ప్రాసస్థ్యమైనవి. మంగళగౌరి కటాక్షం ఏ స్త్రీల పై ఉంటుందో వారికి వైధవ్య బాధ ఉండదు. సర్వవిధ సౌభాగ్యాలతో వారు వర్ధిల్లుతారు.

**శ్రావణ శుక్రవారం**

ఈ మాసంలో పౌర్ణమికి ముందు వచ్చే శు క్రవారంనాడు వరలక్ష్మి వ్రతాన్ని ఆచరిస్తారు. వరలక్ష్మి దేవిని షోడసోపచారాలతో పూజలు చేస్తే అష్టైశ్వర్యాలు, ఆయురారోగ్యాలు, అయిదవతనం, సంతానాభివృద్ది కలకాలం ఉంటాయని పెద్దలు చెప్పారు.

లక్ష్మి దేవి భక్త సులభురాలు. ధనం, భూమి, విజ్ఞానం, ప్రేమ, కీర్తి, శాంతి, సంతోషం, బలం ఈ అష్ట శక్తులని అష్టలక్ష్ములుగా ఆరాధి స్తాము. శ్రీ మహావిష్ణువు లోకాలన్నింటిని రక్షించే వాడు, ఈ శక్తులన్నీ ఈయన ద్వారా ప్రసరించేవే.

రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
విజయభాను క్లాసిఫైడ్స్
Minimum 7 days
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

# రజకుల జీవితాలు మారటం లేదు

## ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్



మహబూబ్‌నగర్ : కాలం మారుతున్నా రజకుల జీవితాలు మాత్రం మారటం లేదని, ఈ అంశాన్ని తాను శాసనసభలో లేవనెత్తగా ముఖ్యమంత్రి కేసీఆర్ స్పందించి రజకులను ఆదుకునేందుకు ప్రణాళిక రూపొందిస్తామని హామీ ఇచ్చారని ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్ పేర్కొన్నారు. మహబూబ్‌నగర్‌లో నిర్వహించిఏన రజకుల జిల్లాస్థాయి సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. పాలమూరు నుంచే పైలెట్ ప్రాజెక్టుగా తీసుకుని రాష్ట్ర ప్రభుత్వం రజకుల అభివృద్ధి పథకాలకు శ్రీకారం చుట్టనుందని వెల్లడించారు. బ్యాంకులతో సంబంధం లేకుండా వ్యక్తిగత, బృందాలకు రుణాలందించేందుకు చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. నేటి సాంకేతికతను ఉపయోగించుకుని రజకుల కష్టాన్ని తీర్చేలా వారికి వాషింగ్ మిషన్లు, వందశాతం రాయితీతో రుణాలు, వాహనాలు అందించనున్నట్లు పేర్కొన్నారు. పలువురు రజక సంఘం నాయకులు మాట్లాడుతూ అన్ని రంగాల్లో వెనుకబడిన రజకులను ఆదుకోవాలని కోరారు.

కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ బి.రాజేశ్వర్‌గౌడ్, పుర ఛైర్‌పర్సన్ రాధ, సింగిల్‌విండో ఛైర్మన్ కోరమోని వెంకటయ్య, రజక సంఘం నాయకులు జయరాములు తదితరులు పాల్గొన్నారు.

# ఏడుపాయల్లో బోనాల సందడి

పాపన్నపేట: జిల్లాలో ప్రసిద్ధి చెందిన ఏడుపాయల వనదుర్గామాత ఆలయంలో బోనాల వూరేగింపులతో సందడి నెలకొంది. వారాంతపు సెలవు ఆదివారం జిల్లాలోని వివిధ ప్రాంతాలతో పాటు పొరుగు జిల్లాలు, జంటనగరాల నుంచి భక్తులు పెద్దఎత్తున తరలివచ్చారు.

పలువురు అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. హైదరాబాద్ నుంచి వచ్చిన పలువురు బోనాల ను సంప్రదాయం ప్రకారం పసుపు, కుంకుమ, వేపకొమ్మలతోపాటు, అలంకరణ సామగ్రితో అత్యంత ఆకర్షణీయంగా తీర్చిదిద్ది, మేళతాళాల మధ్య నృత్యాలు చేస్తూ ఆలయానికి వెళ్లి అమ్మవారికి సమర్పించారు. నిజామాబాద్ ఎమ్మెల్సీ ఆకుల లలిత ఆలయాన్ని సందర్శించి పూజలు చేపట్టారు.

ఒడిబియ్యం పోసి, వెండి కన్నులు, బొట్టు సమర్పించి మొక్కు చెల్లించు కున్నారు. పూజారి రావికోటి పార్థివశర్మ ఆధ్వ ర్యంలో కార్యక్రమాలు కొనసాగాయి. భక్తులకు అసౌకర్యం కలుగకుండా పాపన్నపేట పోలీసులు చర్యలు తీసుకున్నారు.

# అక్రమంగా బియ్యం తరలిస్తున్న లారీ పట్టివేత



అశ్వారావుపేట : సినీఫక్కీలో అక్రమంగా బియ్యం రవాణా చేస్తున్న ఓ లారీ పట్టుబడ్డ వైనం ఇది. మండల పరిధిలోని మామిళ్లవారి గూడెం వద్ద బియ్యాన్ని తరలిస్తున్న లారీ అనుకోకుండా తిరగబడటంతో అసలు విషయం బయటపడింది. రెవెన్యూ, పోలీసు అధికారులు తెలిపిన కథనం ప్రకారం.. మహబూబాబాద్ జిల్లా మహబూబాబాద్-బయ్యారం మధ్య బచ్చురాయి తండాలో రెండు లారీలలో సుమారు 300 క్వింటాళ్ల రేషన్ బియ్యం జూన్ 30 రాత్రి లోడింగ్ చేసుకొని ఈ నెల 1 సాయంత్రం కాకినాడకు బయలుదేరింది. అడ్డదారిలో పాల్వంచ, ములకలపల్లి, అంకంపాలెం, తిరుమల కుంట మీదుగా కాకినాడకు బయలుదేరింది. మామిళ్లవారిగూడెం వద్ద ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోయి అదుపు తప్పి పల్టీకొట్టింది. దీంతో బియ్యం అక్రమ రవాణా దారులు హుటాహుటీన వేరొక లారీని తెప్పించి అర్ధరాత్రి 3గంటలకు వేరొక లారీలోకి లోడు చేస్తుండగా గ్రామస్థులకు అనుమానం వచ్చి పట్టుకున్నారు. విషయాన్ని అధికారులకు సమాచారం అందించారు. దీంతో అసలు విషయం బయటపడింది.

స్పందించిన పౌరసరఫరా విభా గం ఉపతహసీల్దార్ భగవాన్, ఆర్‌ఐ భాను ప్రసాద్, ఎస్సై సురేశ్‌కుమార్, వీఆర్వో ధర్మారావు సంఘటనా స్థలానికి చేరుకొని వాహనాన్ని స్వాధీనపరచుకున్నారు. పట్టుబడిన లారీలో 140 బస్తాలుండగా అందులో 50 క్వింటాళ్లు పూర్తిగా తడిసి ముద్దయ్యాయని భగవాన్ తెలిపారు. బియ్యం రవాణా అక్రమదారు బోడెం చిన్నాను అదుపులోకి తీసుకున్నామని, నిందితులపై కేసు నమోదు చేసి లారీని జప్తు చేసినట్లు ఉపతహసీల్దార్ భగవాన్ తెలిపారు.

# భక్తజన సంద్రంగా గుబ్బలమంగమ్మ ఆలయం

అశ్వారావుపేట : అశ్వారావుపేట మండలంలోని గిరిజనుల ఆరాధ్య దేవత గుబ్బలమంగమ్మ ఆలయ ప్రాంగణం భక్తజన సంద్రంగా మారింది. ముసురులో సైతం భక్తులు పెద్ద ఎత్తున ఆలయానికి తరలివచ్చారు. దీంతో ఆలయ పరిసరాలన్నీ భక్తులతో కిటకిటలాడాయి. మొక్కులు తీర్చుకునేందుకు వచ్చిన భక్తులతో ఆ ప్రాంతం ఆధ్యాత్మికతను సంతరించుకుంది. ఆలయానికి వెళ్లే మార్గం రెండు కిలోమీటర్ల దూరం వరకూ రద్దీ నెలకొంది. గుబ్బలమంగమ్మ ఆలయం పై నుంచి వర్షం ధారలతో పాల నురగగా పారుతోంది. దీంతో భక్తులు ఆ నీళ్లతో స్నానం చేసేందుకు ఎగబడ్డారు. భక్తులు సామూహిక భోజనాలు చేశారు. వచ్చీ పోయే వారి వాహనాలతో ఆ ప్రాంతం అంతా రద్దీగా మారింది. వినాయకపురం చిలకలగండి ముత్యాలమ్మ ఆలయం వద్ద భక్తులు అధిక సంఖ్యలో వచ్చారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు భక్తుల రాకపోకలతో ఆలయం సందడిగా మారింది.

# బంగారం దుకాణం వద్దని ఆందోళన

మోటకొండూరు : మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేయబోతున్న మార్వాడి బంగారం దుకాణం వద్దని గ్రామస్థులు దుకాణం వద్ద ఆందోళన చేశారు. గతంలో జ్యూవెలరీ దుకాణం షాపు పెట్టి సుమారు రూ.70 లక్షలతో ఉడాయించిన సంగతి మరువక ముందే ఓ యజమాని ప్రభుత్వ అనుమతి లేకుండా బంగారం దుకాణం పెట్టడానికి సన్నాహాలు చేస్తున్నాడని ప్రజలు అతనితో వాగ్వాదానికి దిగారు. ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడుతుండటంతో ఎస్సై అశోక్‌కుమార్ కలుగజేసుకొని వారితో మాట్లాడి శాంతింపజేశారు. బంగారం దుకాణం యజమానికి ప్రభుత్వం నుంచి లైసెన్స్ తీసుకున్న తర్వాతనే షాపు ప్రారంభించాలని చెప్పారు. దీంతో ఆ షాపు యజమాని, ప్రజలు అక్కడి నుండి వెళ్లిపోయారు.

# హరితపందిరిలో వ్యవసాయంతో లాభాలు

## ఉద్యాన కళాశాల డీన్ శ్రీనివాసన్

పెద్దమందడి : ప్రస్తుతం కొనసాగుతున్న కరవుతో రైతులు వ్యవసాయం చేసేందుకు వెనకడుగు వేస్తున్నారు. ఇలాంటి వ్యవసాయాధారిత రైతులకు పాలీహౌజ్ వ్యవసాయం లాభదాయకంగా ఉంటుందని మోజర్ల ఉద్యానవన కళాశాల డీన్ శ్రీనివాసన్ చెబుతున్నారు. ఈ పాలీహౌజ్ నిర్మాణానికి ప్రభుత్వం ఎకరానికి రూ.35 లక్షలు మంజూరు చేస్తోందని, రైతువాటాగా రూ.8లక్షలను ఖర్చు చేయాల్సి ఉంటుందన్నారు. పాలీహౌజ్‌లో కురగాయాలు, పూలమొక్కలను సాగు చేసుకోవచ్చని సూచించారు. పాలీహౌజ్‌లో సాగుచేసే పంటల నిర్వహణకు సైతం ప్రభుత్వమే నిధులు మంజూరు చేస్తోందన్నారు. రైతులు కేవలం సాగును పరిరక్షించుకోవడమేనని ఆయన అన్నారు. తక్కువ నీటితో ఎక్కువ సాంద్రత, అధిక దిగుబడులు తీయవచ్చని ఆయన తెలిపారు. పాలీహౌజ్ నిర్మించుకోదలచిన రైతులు పూర్తి వివరాలకు పెద్దమందడిలోని మోజర్ల ఉద్యానవన కళాశాలలో సంప్రదించాలని ఆయన సూచించారు.

# సామాన్యుడి మేలు కోసమే జీఎస్‌టీ

## జిల్లా భాజపా అధ్యక్షుడు బాణాల లక్ష్మారెడ్డి

నాగిరెడ్డిపేట : సామాన్య ప్రజల మేలు చేకూర్చేందుకు ప్రధాన మంత్రి మోదీ జీఎస్‌టీని అమలు చేశారని భాజపా జిల్లా అధ్యక్షుడు బాణాల లక్ష్మారెడ్డి తెలిపారు. మండలంలోని మాటూర్, మాసన్‌పల్లి గ్రామాల్లో పార్టీలో చేరిన 50 మంది యువకులు, పెద్దలకు కండువాలను కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... భాజపా మూడేళ్ల పాలనలో అవినీతికి తావులేకుండా అందిస్తుందన్నారు. దేశంలో 29 రాష్ట్రాల్లో 29 పన్నులతో ఇబ్బందులు పడ్డారన్నారు. దేశవ్యాప్తంగా ఒకే పన్ను ఉండాలనే సంకల్పంతో జీఎస్‌టీని తీసుకువచ్చారని పేర్కొన్నారు. ఇది చట్టం సామాన్యుడికి వరం, పన్నులు చెల్లించని అక్రమాలకు బల్లెంగా మారుతుందన్నారు. 2019లో తిరిగి భాజపా అధికారంలోకి వస్తుందన్నారు. ఆదిశగా మోదీ సంక్షేమ పథకాలను గ్రామాల్లో ఇంటింటికి తీసుకువెళ్లి చైతన్య పర్చుతున్నామన్నారు. దీంతో యువత పార్టీలో పెద్ద సంఖ్యలో చేరుతున్నారని పేర్కొన్నారు. మండలంలోని మాటూర్ గ్రామంలో అనీల్‌రెడ్డి, పల్లంరాజు అధ్వర్యంలో పలువురు పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పారు. కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు రవీగౌడ్, భాజపా మండల అధ్యక్షుడు హన్మాండ్లు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్, నాయకులు నరేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రాజిరెడ్డి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# తెరసం రాష్ట్ర అధ్యక్షుడిగా జిల్లా వాసి

నిజామాబాద్ : తెలంగాణ రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా నిజామాబాద్ జిల్లా రెంజల్ మండలం నాళేశ్వరానికి చెందిన ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ నాళేశ్వరం శంకరం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తెరసం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా జిల్లాకు చెందిన దేవేందర్, కార్యవర్గ సభ్యులుగా నర్సింహస్వామి, కార్యదర్శిగా కాసర్ల నరేశ్‌రావులను ఎన్నుకున్నారు. ఆదివారం హైదరాబాద్‌లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో నూతన కార్యవర్గాన్ని ఘనంగా సత్కరించారు. తెలంగాణ సాహిత్య అకాడమి ఛైర్మన్ డాక్టర్ నందిని సిద్ధారెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.

# రామయ్యకు బంగారు పుష్పార్చన



భద్రాచలం : భద్రాచలం శ్రీసీతారామచంద్ర స్వామి వారికి ప్రత్యేక పూజలు జరిగాయి. అభిషేక మహోత్సవం కనులకు పండుగ చేసింది. ప్రధాన ఆలయంలో జరిగిన ఈ వేడుకను కనులారా వీక్షించిన భక్తులు మంత్ర ముగ్ధుల య్యారు. తమకు దక్కిన భాగ్యానికి ఉప్పొంగి పోయి కానుకలు సమర్పించి తీర్థ ప్రసాదాలను స్వీకరించి జైశ్రీరాం అంటూ నీరాజనాలు పలికారు. బంగారంతో తయారైన పువ్వులను స్వామివారి పాదాల వద్ద ఉంచి అర్చన చేశారు. బంగారు పుష్పాల పూజను విశేష సంఖ్యలో తిలకించారు. అర్చకులు సుప్రభాతం పలికి ఆరాధన జరిపి నామార్చనలు చేశారు. వె%దిక పెద్దలు క్షేత్ర విశిష్టతపై చేసిన ప్రవచనం తన్మయులను చేసింది. వె%ష్ణవ సంప్రదాయం మేరకు విష్వక్సేన పూజ చేసి పుణ్యాహ వాచనం నిర్వహించి కంకణ ధారణ జరిపారు. కన్యాదానం చేసి ప్రవరను పఠించి సీతమ్మకు యోక్త్రధారణ రామయ్యకు యజ్ఞోపవీత ధారణ ఘనంగా జరిపారు. మంగళవాయిద్యాలు మార్మోగుతుండగా మాంగళ్య ధారణ జరిగింది. తలంబ్రాల వేడుక పరమానందం కలిగించింది.

దర్బారు సేవలో మంత్రోచ్చారణలు ఆధ్యాత్మికతను పెంచా యి. చిత్తా నక్షత్రం సందర్భంగా యాగశాలలో సుదర్శన హోమం వైభవంగా జరిగింది. నేడు ముత్తంగి రూపంలో రామయ్య దర్శనం ఉంటుందని ప్రధానార్చకులు జగన్నాథాచార్యులు తెలిపారు.

# టీఎస్‌పీఎస్సీ ఉద్యోగ నియామకాల్లో అక్రమాలు

## సీఎల్పీ ఉప నేత కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

జమ్మిగడ్డ : వచ్చే ఎన్నికల్లో అధికారమే లక్ష్యంగా ముందుకెళ్తామని సీఎల్పీ ఉప నేత కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. సూర్యాపేట శివారులోని ఓ హోటల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. విత్తనాలు వేసి 20 రోజులు కావొస్తున్న నేటికీ అవి మొలకెత్తక రైతులు ఆందోళన చెందుతున్నారన్నారు. తెరాస ప్రభుత్వం నకిలీ విత్తనాలను అరికట్టేందుకు తగిన చర్యలు తీసుకోకుండా రుణమాఫీ చేస్తామని చెప్పి మూడేళ్లు దాటినా ఆ హామీ అమలు వడ్డీకే సరిపోయిందని విమర్శించారు. కులాల వారీగా విడగొట్టి చేపలు, గొర్రెలు అంటూ కులవృత్తులను ప్రోత్సహిస్తున్నారని, వారి పిల్లలకు ఇచ్చే ఫీజు రీయంబర్స్‌మెంట్‌నూ తీసేసి కులవృత్తులు చేసుకోమంటున్నారని తెలిపారు. తెలంగాణ ప్రాజెక్టులను 96 శాతం ఆంధ్రా గుత్తేదార్లకు ఇచ్చి తెలంగాణ సొమ్మును వారికి దోచిపెడుతున్నారని ఆరోపించారు. అన్ని నియోజకవర్గాల్లో సర్వే జరిపామని, మార్కులను బయట పెట్టిన సీఎం కేసీఆర్ సూర్యాపేట నియోజక వర్గాన్ని వదిలేయడం వారి పాలనకు నిదర్శనం అని తెలిపారు. సూర్యాపేట, నకిరేకల్, తుంగతుర్తి నియోజక వర్గాలలో ఏ ఒక్కదాట్లోనైనా రాజీనామా చేసి గెలిపిస్తే వచ్చే ఎన్నికల్లో తెరాసకు పూర్తి మద్దతు ప్రకటిస్తామని చెప్పారు. టీఎస్‌పీఎస్సీ ద్వారా ఎంపిక చేసే ఉద్యోగ నియామకాల్లో అక్రమాలు చోటు చేసుకుంటున్నాయని ఆరోపించారు. కార్యక్రమంలో నకిరేకల్ మాజీ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య, ఓబీసీ సెల్ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు ముశం రవికుమార్, నల్గొండ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్‌లీడర్ దూదిమెట్ల సత్తయ్య, రమణారెడ్డి, మున్న రమేష్, పవన్, వల్లమల్ల వంశీ, సందీప్, రాజు, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఆకాశమే హద్దుగా ఎదగాలి

రాయపర్తి : చదువుకునేందుకు విద్యార్థులకు అన్ని అవకాశాలు కల్పిస్తాం.. ఆకాశమే హద్దుగా ఎదగాలని ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి అన్నారు. వరంగల్ రూరల్ జిల్లా రాయపర్తిలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఆయన డార్మిటరీని ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో కడియం మాట్లాడారు. పోరాటంతో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఎస్సీ, ఎస్టీ బాలికలకు పట్టణాల్లో కిరాయి ఇళ్లు ఇవ్వకపోవడంతో డిగ్రీ చదవలేక పోతున్నారని, ఈ విషయాన్ని ముఖ్య మంత్రి దృష్టికి తీసుకొస్తే 30 డిగ్రీ కళాశాలలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇదంతా కేజీ టూ పీజీలో భాగమేనన్నారు. భావితరాలకు బంగారు భవిష్యత్తు ఇవ్వడమంటే నాణ్యమైన విద్యనందించడమేనన్నారు. రాయపర్తికి బాలికల డిగ్రీ కళాశాలను మంజూరు చేయనున్నట్లు తెలిపారు. గతంలో నిధులు, నియామకాలను పట్టించుకునే వారు లేక విద్యావ్యవస్థ కుంటుపడిందన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఆ అవకాశాన్ని కల్పిస్తుందన్నారు. కార్యక్రమంలో కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్, ఎమ్మెల్యే ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఎంపీ పసునూరి దయాకర్, జడ్పీ ఛైర్మన్ జి.పద్మ, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కార్యదర్శి ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్, ఆర్‌సీవో రమాదేవి, డీసీవో జయమ్మ, గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ చావ జ్యోతి, సర్పంచి ఎండీ ఉస్మాన్, ఎంపీపీ గుగులోతు విజయ, జడ్పీటీసీ సభ్యురాలు వంగాల యాకమ్మ, పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నిస్వార్థంగా పని చేసినప్పుడే గుర్తింపు

## ఘడియగౌరారంలో మాజీ ఎమ్మెల్యే నారాయణరావు వర్ధంతి



చింతపల్లి : ప్రతి వ్యక్తి నమ్మిన సిద్ధాంతం కోసం నిస్వార్థంగా పని చేసినప్పుడే సమాజంలో మంచి గుర్తింపు వస్తుందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకట్‌రెడ్డి అన్నారు. మండలంలోని ఘడియ గౌరారం గ్రామంలో మునుగోడు మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని నారాయణరావు ప్రథమ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో ఆయన మాట్లాడారు. తెలంగాణ సాయుధ పోరాటంలో, రైతాంగ సమస్యలపై సీపీఐ ఆధ్వర్యంలో నారాయణరావు చేసిన పోరాటాలు మరువలేనివని అన్నారు. జిల్లాలో నెలకొన్న కరవు నుంచి ప్రజలను విముక్తి చేసేందుకు సాగు, తాగునీటి ప్రాజెక్టుల నిర్మాణానికి ముందుండి పోరాడిన వ్యక్తి అని తెలిపారు. బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కోసం నిరంతరం చిత్తశుద్ధితో పని చేయడంతో పాటు ప్రతి కార్యకర్తకు అందుబాటులో ఉండటంతో ప్రజలు మూడు సార్లు ఆయన్ను ఎమ్మెల్యేగా గెలిపించారని చెప్పారు. నారాయణ రావు ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. అంతకు ముందు నారాయణరావు స్తూపం వద్ద పూలమాలలు వేసి నివాళి అర్పించారు.

కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి పల్లా వెంకట్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి పల్లా నర్సింహారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు ఉజ్జిని యాదగిరిరావు, సుధాకర్‌రావు, ఏఐటీ యూసీ రాష్ట్ర కార్యదర్శి ఉజ్జిని రత్నాకర్‌రావు, సీపీఐ మండల కార్యదర్శి ఉజ్జిని యుగేందర్ రావు, ఉజ్జిని విద్యాసాగర్‌రావు, భాస్కర్‌రావు, పల్లె నర్సింహ, శ్రీనివాస్, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# యాదాద్రిపై జీఎస్టీ భారం పడొచ్చని అంచనా

## స్పష్టత కోసం ఎదురుచూస్తున్న ఆలయ నిర్వాహకులు

యాదగిరిగుట్ట : వస్తు సేవా పన్ను (జీఎస్టీ) భారం పుణ్య క్షేత్రాల ఖజానాపై ఎలా ఉంటుందనే విషయంపై ఇంకా స్పష్టత రాలేదు. ఆలయాలకు ప్రసాదాల విక్రయాలు, ఆర్జిత పూజలు, అద్దెగదులు, ప్రత్యేక దర్శన టికెట్లు.. తదితర మార్గాల ద్వారా రాబడి వస్తుంటుంది. జీఎస్టీ తమకు వర్తిస్తుందో లేదో అన్న మీమాంసతో ఆలయాల నిర్వాహకులు ఏ నిర్ణయం తీసుకోలేకపోతున్నారు. తెలంగాణ రాష్ట్రంలోని పెద్ద దేవాలయాలైన యాదాద్రి, వేములవాడ, భద్రాద్రి క్షేత్రాల్లో ఇప్పటి వరకు మార్పులేవీ చేపట్ట లేదు. గతంలో అమ్మకం పన్ను మినహాయింపు ఇచ్చారు. దీంతో ఆలయాలపై ఆ భారం పడలేదు. తాజాగా జీఎస్టీ ప్రభావం ప్రముఖ పుణ్యక్షేత్రమైన యాదాద్రి దేవస్థానంపై పడనుందన్న మీమాంసతో అధికారులు తలమునకలవుతున్నారు. ఇప్పటి వరకు ఎలాంటి సమాచారం రాకపోవడంతో అమ్మకాలపై పన్ను ఏ శాతం భరించాల్సి వస్తుందోనని అధికారులు లెక్కలేస్తున్నారు. పక్క రాష్ట్రంలోని తిరుమల తిరుపతి దేవస్థానానికి సైతం జీఎస్టీ నుంచి మినహాయింపు ఇవ్వలేదు. దీంతో తమపై పన్ను భారం పడక తప్పదేమోననే భావనతో సంవత్సర ఆదాయంలో ఏయే పద్దులపై ఏ మేరకు జమ అవుతుందోనని లెక్కలు తీస్తున్నారు. శ్రీ స్వామి ప్రసాదాల విక్రయాలు, భక్తులు జరిపించే ఆర్జిత పూజలు, వ్రతాలు, అద్దెగదులు, ప్రత్యేక దర్శన టికెట్లతోపాటు అన్నదానం విరాళాల ద్వారా సమకూరే ఆదాయం నుంచి చెల్లించాల్సిన పన్ను భారాన్ని ఎలా పూడ్చుకోవాలోననే ఆలోచనలు చేస్తున్నారు. ఏటా రూ.70 కోట్ల నుంచి రూ.75 కోట్ల రాబడిగల యాదాద్రీశుడిపై 5, 12, 18, 28 శాతం పన్నుల్లో ఏది ఖరారు కాగలదో ఇంకా తేలలేదు. గతంలో దాతలు ఆలయాలకు సమర్పించే విరాళాలలో ఆదాయ పన్ను మినహాయించే వెసులుబాటు కొనసాగింది. జీఎస్టీ విధానం ప్రవేశంతో ఆ వెసులుబాటు కొనసాగుతుందా లేదా అన్నది తేలాల్సి ఉంది. ఉన్నతస్థాయి అధికారుల నుంచి సమాచారమేమీ రాకపోవడంతో తామింకా ఏ నిర్ణయం తీసుకోలేక పోతున్నామని ఆలయ అధికారులు చెబుతున్నారు. ఏటా ప్రత్యేక దర్శన టికెట్ల ద్వారా రూ.4.5 కోట్లు, ప్రసాదాల విక్రయంతో రూ.15 కోట్లు, వ్రతాలతో రూ.2.80 కోట్లు, అద్దె గదుల ద్వారా రూ.2.10 కోట్లు, ఆర్జిత సేవలతో రూ.4.20 కోట్ల రాబడి చేకూరుతుంది. వీటితోపాటు భక్తులు సమర్పించే తలనీలాలు, అన్నదానం విరాళాలు, తదితర విభాగాల ద్వారా ఏటా రూ.70 కోట్లకు పైగా శ్రీ స్వామి ఖాతాలో జమవుతున్నాయి. భక్తులు సమర్పించే తలనీలాలపై కూడా జీఎస్టీ ప్రభావం పడనుందని దేవాదాయశాఖ అధికారులు అంటున్నారు. ఏ రకమైన ఆదేశాలు రాకపోవడంతో అధికారులు లెక్కలకే పరిమితమయ్యారు. పూర్తిస్థాయిలో స్పష్టత వస్తేకానీ ఓ అంచనాకు రాలేమంటూ యాదాద్రి ఆలయ ఈవో గీత చెబుతున్నారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియ మాత్రం చేసుకోవాల్సి ఉంటుందని ఆలయ అకౌంట్స్, ఆడిట్ అధికారులు యోచిస్తున్నారు.

# తలనొప్పికి చెక్ పెట్టాలంటే...



సాధారణంగా నిద్రలేమి, ఆహారం, మానసిక ఒత్తిడితోనే తలనొప్పి ఏర్పడుతుంది. మనం తీసుకునే ఆహారం లోనూ తలనొప్పి కారకాలుంటాయని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. కాఫీలోని కెఫిన్, బటర్‌లోని టైరమైన్, అరటి పండ్లు, ఆరెంజ్, లెమన్‌లోని సిట్రస్ తలనొప్పిని రేకెత్తిస్తుంది. తలనొప్పిని దూరం చేసుకోవాలంటే.. ఆహారంలో మార్పులు చేయాలి. డైట్‌లో కూరగాయలు, పండ్లు, ఆకుకూరలు ఎక్కువగా చేర్చుకోవాలి.

చీజ్. చాక్లెట్, మటన్ తీసుకోకూడదు. వీటికి బదులుగా విటమిన్ డి, విటమిన్ సి, క్యాల్షియం, బీ 12 వంటివి దాగివున్న ఆహార పదార్థాలను తీసు కోవాలి. క్యాబేజీ, క్యాలీఫ్లవర్, మెంతికూర తీసు కోవాలి. ముఖ్యంగా ఫాస్ట్ ఫుడ్, మసాలా ఫుడ్ అసలొద్దు. ఎంఎస్‌జీ కలిగిన అజినోమోటో వంటివి కూడా తలనొప్పికి కారణాలవుతాయి. పోషకాలతో కూడిన ఆహారం, మంచి నిద్ర, మితమైన వ్యాయా మం వంటివి తలనొప్పిని దూరం చేస్తాయి.

**తలనొప్పికి చెక్ పెట్టే టిప్స్**

సాల్ట్ ఉప్పు కాకుండా రాళ్ల ఉప్పును కాసింత చేర్చిన పాలను తీసుకోవడం ద్వారా తలనొప్పి నయం అవుతుంది.

ఒక గ్లాసుడు వేడి నీటిలో నిమ్మరసం చేర్చి తీసుకోవచ్చు. యూకలిప్టస్ తైలం బాగా పనిచేస్తుంది.


గోరువెచ్చని ఆవు పాలు తీసుకుంటే తలనొప్పి తగ్గుతుంది. తలనొప్పిగా ఉంటే ఆహారంలో కాస్త నెయ్యి చేర్చుకుంటే బెటర్ మసాలా దినుసుల్లో దాల్చిన చెక్కను పేస్ట్‌లా నూరుకుని నుదుటికి రాసుకుంటే ఉపశమనం లభిస్తుంది. చందనంను పేస్ట్‌లా చేసుకుని నుదుటికి రాసినా ఫలితం ఉంటుంది. కొబ్బరి నూనెను నుదుట రాసుకుని 15 నుంచి 20 నిమిషాల పాటు మసాజ్ చేసుకుంటే తలనొప్పి పరార్ అవుతుంది. కొబ్బరి నూనె వేడిని తగ్గిస్తుంది.

నీరు, వెల్లుల్లిని రుబ్బుకున్న ఆ రసాన్ని ఒక స్పూన్ తీసుకుంటే తలనొప్పిని నయం చేసుకోవచ్చు. పరగడున ఒక ఆపిల్ ముక్కను కట్ చేసి అందులో లైట్‌గా ఉప్పు రాసి తీసుకుంటే తలనొప్పి నుంచి ఉపశమనం పొందవచ్చు. ఆపిల్‌ను మాత్రం తీసుకున్నా గోరువెచ్చని పాలు లేదా నీళ్లు తీసుకోవాలి. ఇలా పది రోజులు చేస్తే తలనొప్పంటూ ఉండదు.

తలనొప్పిని దూరం చేసే గుణం బాదం నూనెను ఉంది. అందుచేత నుదుట బాదం నూనె రాసుకుని 15 నిమిషాల పాటు మసాజ్ చేసుకుంటే మంచి ఫలితం ఉంటుంది. తమలపాకుల్ని తీసుకుని పేస్ట్‌లా రుబ్బుకుని నుదుటిపై రాసుకుంటే తలనొప్పి తగ్గిపోతుందని ఆయుర్వేద నిపుణులు అంటున్నారు.




# ఆహారం కాని వాటిని పిల్లలు తీసుకుంటున్నారు




ఎందుకు, ఏమిటి అన్న ఆసక్తి పిల్లలకు చాలా ఎక్కువ. ఎదుటివస్తువు ఏమిటో తెలుసుకునేందుకు వాళ్లు అనుసరించే పద్ధతి... దాన్ని నోట్లో పెట్టుకోవడం పిల్లలు దేన్నిపడితే దాన్ని అలా నోట్లో పెట్టుకోవడం...ఛీ..ఛీ.. దాన్ని తీసేయ్ అంటూ పెద్దలు చిరాకుపడటం మామూలే. అందుకే వాళ్లు పిల్లలు దేన్నో మింగేయడం, పెద్దలు దాంతో ఆందోళన పడటం 80 శాతం మది పిల్లలలో జరిగేదే. అయితే ఇలా నోట్లోకి వెళ్లే వస్తువులు జీర్ణవ్యవస్థ మొత్తం చుట్టేసి సాధారణంగానే బయటకు వస్తాయి. కొన్నిసార్లు వాటివల్ల ప్రమాదం జరిగే అవకాశం కూడా ఉంది. అటు కక్కలేక, ఇటు మింగలేక అన్నట్లుగా ఉంటుంది. ఆ స్థితినుంచి పిల్లల్ని ఎలా బయట పడేయాలో తెలిపే కథనమే ఈ వారం...

***జాగ్రత్తలు:***

బ్లేడ్లు, శీలలు, మొలలు, గాజుముక్కలు వంటివి పిల్లలకు అందుబాటులో ఉంచకూడదు. పాకే పిల్లలు, అప్పుడే తప్పటడుగులు వేస్తున్న పిల్లలు వస్తువులను నోట్లో పెట్టుకునే అవకాశం ఎక్కువ. వాటిని అందుబాటులో లేకుండా చూడాలి.

***వస్తువు మింగిన పిల్లలో కనబడే లక్షణాలు:***

పిల్లాడు ఏదో వస్తువు మింగాడని సాధారణంగా పక్కపిల్లలు చెబితే తెలుస్తుంది. లేదా అలా మింగినప్పుడు కనిపించే కొన్ని సాధారణ లక్షణాల ద్వారా ఆ తర్వాత తెలుసుకుంటారు. ఎందుకంటే చాలామంది పిల్లలో వస్తువు మింగగానే ఎలాంటి క్షణాలు కనిపించకపోవచ్చు. అయితే క ఒందరిలో కొన్ని క్షణాలు కనిపించే అవకాశం ఉంది. సాధారణంగా పిల్లలు చాలా వస్తువులను మింగేసే అవకాశం ఉంది. ప్రధానంగా నాణేలు, పిన్నులు, స్క్రూలు, బటర్ బ్యాటరీలు, ఆటవస్తువుకు సంబంధించిన పార్టులు, చిన్నపాటి ఉంగరాలు, సీసాలమీద మూతలు ఊడిపోయిన దంతాలు వంటివి మింగేసేందుకు అవకాశాలు ఎక్కువ. పిల్లలు ఏదైనా వస్తువును మింగేస్తే అప్పటికే ఆ పిల్లలకు సమస్యలు ఉంటే సమస్య తీవ్రత మరింత పెరగవచ్చు.

***ఏదైనా వస్తువును మింగినప్పుడు ఏమవుతుంది?***

ఏదైనా వస్తువు మింగితే అది గొంతులోనుంచి ఊపిరితిత్తుల్లోకి గాలిగొట్టంలోకి ప్రవేశించడం లేదా ఆహారనాళంలోకి వెళ్లడమో జరగవచ్చు. తొలుత ఆ వస్తువు నోట్లోంచి గొంతుమార్గంలోకి వెళుతుంది. అక్కడ క్రికోఫ్యారెంజినస్ స్లింగ్ అనే కండరం సహాయంతో మింగే ప్రక్రియ జరుగుతుంది. ఒక్కోసారి పిల్లలు తెలియకుండా మింగేసిన ఆ వస్తువు అక్కడే ఇరుక్కునే అవకాశం ఉంది. ఒక్కోసారి పెద్దలు దీన్నే గొంతుకు అడ్డం పడింది అని వ్యవహరిస్తుంటారు. చాలా సందర్భాలలో ఇలా మింగిన వస్తువులను ఇక్కడ పట్టేసేందుకు అవకాశం ఉంది. అలాగే చాలా సందర్భాల్లో అది గొంతులోని క్రికోఫ్యారెంజియల్ స్లింగ్ దాటి ఆహారనాళం నుంచి కడుపులోకి వెళ్లే సమయంలో స్ఫింకర్ వద్ద ఇరుక్కుపోయి ఉండవచ్చు. చాలా వరకూ దాన్ని కూడా దాటి స్టమక్‌లోకి వెళ్లవచ్చు. పిల్లలలో అప్పటికే అన్నవాహికలో ఏదైనా సమస్య ఉంటే పిల్లలు మింగిన వస్తువు..ఆ సమస్య ఉన్న చోట ఇరుక్కుపోయే అవకాశం ఉంది. ఆ మిగిన వస్తువు పదునైనది కాకుండా ఈ స్క్రూ లాంటిదే అయితే అది జీర్ణవ్యవస్థ పొడవునా ఎక్కడా చిక్కుబడకుండా ఉండేందుకు అవకాశం ఉంది. ఎక్కడో ఒక్కచోట ఇరుక్కుపోయే అవకాశమూ ఉంది. అదే పదునుగా, సూదిగా ఉండే వస్తువులయితే ఎక్కడైనా గుచ్చుకుపోయే అవకాశం ఉంది.

***అన్నవాహిక నుంచి పేగుల దిశగా:***

మింగిన వస్తువు సాఫీగా వెళితే అది మొదట అన్నవాహికలోకి వెళుతుంది. అయితే కొన్నిసార్లు మింగిన వస్తువు స్టమక్ పొరలలో చుక్కుకుంటే ముందుకు కదలలేకపోవచ్చు. కానీ చాలా సందర్భాల్లో సాఫీగానే ముందుకు వెళుతుంది. ఒకవేళ ఆ మింగిన వస్తువు జింక్‌తో తయారై అది పొట్టలోని అంతర్గతస్రావాలతో రసాయనిక చర్య జరపవచ్చు. అలాంటప్పుడు పొట్టలో పుండ్లు వచ్చే అవకాశం ఉంది. ఒకవేళ వస్తువులు పొడవుగా లేదా వెడల్పుగా ఉంటే పైలోరిక్ స్పింక్టర్‌లోని ఒంపు దగ్గర ఇరుక్కుపోవచ్చు. అలాంటప్పుడు ఆ వస్తువు పేగుల్లోకి జారదు.

వస్తువు మింగిన పిల్లలో కనబడే లక్షణాలు:

పిల్లాడు ఏదో వస్తువు మింగాడని సాధారణంగా పక్కపిల్లలు చెబితే తెలుస్తుంది. లేదా అలా మింగినప్పుడు కనిపించే కొన్ని సాధారణ లక్షణాల ద్వారా ఆ తర్వాత తెలుసుకుంటారు. ఎందుకంటే చాలామంది పిల్లలో వస్తువు మింగగానే ఎలాంటి క్షణాలు కనిపించకపోవచ్చు. అయితే క ఒందరిలో కొన్ని క్షణాలు కనిపించే అవకాశం ఉంది.

మింగడంలో ఇబ్బంది..

ఆహారం తీసుకోవడానికి పిల్లలు నిరాకరించడం..

బరువు తగ్గడం..

తమకు తెలియకుండానే లాలాజలం కార్చడం..

గొంతు పట్టేయడం..

లోపల ఏదో వస్తువు ఉన్నట్లుగా ఫీల్ అవడం..

వాంతులు, రొమ్ములో ఏదో ఇబ్బంది, ఛాతీనొప్పి..

కారణం తెలియని జ్వరం..

మగతగా ఉండటం, అయోమయం..


కడుపునొప్పి..

శరీర ఉష్ణోగ్రత పెరగడం..

వస్తువు జీర్ణాశయ మార్గంలో ఉంటే ఒక్కోసారి పిల్లల కడుపు పట్టుకుంటే గిలగిలలాడిపోవచ్చు..

మింగిన వస్తువు గొంతులోనో, ఆహారనాళం మొదటిలోనో ఉంటే దాన్ని ఎండోస్కోప్‌తో వెంటనే తొలగించాలి.

# మూత్రపిండంలో రాళ్లు



మన శరీరంలో మూత్రపిండాలు కీలకమైన విధులు నిర్వహిస్తూ ఆరోగ్యాన్ని కాపాడేందుకు దోహద పడతాయి. చిక్కుడు గింజ ఆకారంలో ఉండే మూత్రపిండాలు రోజుకు నీరు, రక్తంతో కలిపి 600వందల నుంచి 700 వందల లీటర్ల ద్రవాలను వడోస్తూ ఉంటాయి. ఈ ప్రక్రియంలో వ్యర్థపదార్థాలను వేరుచేసి విసర్జించేలా చేస్తాయి. మదుమేహం ఉన్న వారిలో ఈ పరిణామం మరింత ఎక్కువగా ఉంటుంది. రక్తంలో కాల్షియం, పాస్ఫేట్లు, ఆక్సిలేట్లు, మేగ్నిషియం, యూరియా వంటివి అవసరానికి మించి ఉంటే అవి చిన్న చిన్న స్పటికాలుగా మారుతాయి. ఇలాంటప్పుడు స్పటికాలు కలిసి రాయిగా మారే అవకాశం ఉంటుంది. కొందరిలో విటమిన్ ఏ, డిలు ఎక్కువగా ఉన్నా విటమిన్ - బి కాంప్లెక్స్ తక్కువగా ఉన్నా రాళ్ళు ఏర్పడుతుంటాయి. రాళ్ళు ఏర్పడటానికి యూరిక్ ఆసిడ్ ఒక బలమైన కారణంగా చెప్పవచ్చు. థైరాయిడ్ సమస్య కారణంగా వేసుకునే మందులు, గ్యాస్ట్రిక్ సమస్యల కారణంగా తీసుకునే తీసుకునే ద్రవాలు కూడా రాళ్ళు తయారు కావడానికి కారణాలుగా చెప్పవచ్చు.

దాదాపు 10శాతం రాళ్ళు దీర్ఘకాలిక సమస్యల కారణంగా ఏళ్ళ తరబడి తీసుకునే మందుల వల్లే ఏర్పడతాయి. మ'ద్యపానం చేసే వారిలోనూ ఈ సమస్య అ'దికంగా కనపడుతుంది. వీటన్నింటితో పాటు అవసరానికి సరిపడా నీటిని తీసుకోక పోవడం మరో ప్ర'దాన కారణంగా చెప్పవచ్చు. తీసుకునే ఆహారంలో కూడా రసాలు, పులుసులూ ఇవేమి లేకుండా ఘనాహారమే తీసుకునే వారిలో కూడా ఎక్కువ మంది ఈ సమస్యకు లోనవుతుంటారు. నీటిని ఎక్కువగా తీసుకోవడంతో పాటు పళ్ళ రసాలు తీసుకునే వారిలో చిన్న చిన్న స్పటికాలు, వ్యర్థపదార్థాలు సులువుగా కొట్టుకుపోతాయి. కిడ్నీలో రాళ్ళు ఏర్పడే సమస్య 20ఏళ్ళ వయస్సు నుంచి 60 ఏళ్ళ దాకా ఉంటుంది. 30 నుంచి 40 ఏళ్ళవయస్సు వారిలోనే ఈ సమస్య ఎక్కువగా కనిపిస్తుంది. వీరిలో ఎక్కువగా పురుషులే ఉండటం గమనార్హం.

**గుర్తించడమెలా......**

కిడ్నీలో రాళ్ళు అంత స్వల్ప వ్యవధిలో తయారు కావు. ముందు అతి సూక్ష్మమైన స్పటికాలు తయారవుతూ ఉంటాయి. అలా కొన్నేళ్ళు గడచిన తరువాతే ఆ స్పటికాలన్నీ కలిసి ఒక రాయిగా మారతాయి. స్పటికాలుగా ఉన్నప్పుడే స్కానింగ్ పరీక్షలతో సమస్యను గుర్తిస్తే స్పటికాలు రాళ్ళుగా మారకుండా అరికట్టేందుకు అవకాశం ఉంటుంది. అయితే మూత్రపిండాల్లో రాయి తయారవుతున్న సమయంలో ఎలాంటి బాధా ఉండదు. తయారైన రాయి మూత్రనాళం ద్వారా బయటికి రాబోతున్న సమయంలో మాత్రమే నొప్పి వస్తుంది. వెన్ను భాగంలో మొదలయ్యే ఈ నొప్పి మామూలుగానే కొన్ని సార్లు తీవ్రంగానూ ఉంటుంది. కొన్ని సార్లు కూర్చోవడం, పడుకోవడం కూడా దుర్భరంగా మారుతుంది. మూత్రనాళం గుండా బయటకు వచ్చేందుకు ప్రయత్నిస్తున్న సమయంలో సన్నగా ఉన్న నాళంలో ఇరుక్కుపోవడం వల్ల బయటకు రాలేక రాపిడిలో నొప్పి వస్తుంది. కొన్ని సార్లు మూత్రపిండం నుంచి రాళ్ళు చిన్న చిన్నవిగా ఉన్నప్పుడు మూత్రాశయంలోకి చేరతాయి. అక్కడికి చేరగానే మరింత పెరుగుతాయి. అక్కడినుంచి మూత్రనాళంలోకి వెళ్ళగానే తిరిగి నొప్పి ప్రారంభమవుతుంది. ఇలాంటప్పుడు అల్ట్రాసౌండ్, సిటి స్కాన్‌ల ఆ'దారంగా శస్త్రచికిత్స అవసరమా లేదా అనే విషయాన్ని డాక్టర్లు నిర్ధారిస్తారు. రాళ్ళు ఉన్న ప్రతీ ఒక్కరికి శస్త్రచికిత్స అవసరమా అంటే అవసరం లేదనే చెప్పవచ్చు. ఈ సమస్యను శాశ్వతంగా నివా రించేందుకు మం దులతోనే కాదు ఆహారంలో చేసే మార్పు లతో పాటు నీటికి ఎక్కువగా తీసుకో వడం, పరిశుభ్ర మైన నీటిని తీసు కోవడం చాలా ముఖ్యం.

# గుండెజబ్బుకు ముందు జాగ్రత్త

గుండె జబ్బులు దగ్గరకు రాకుండా ఉండాలంటే మంచి ఆహారపు అలవాట్లను ఒంట బట్టించుకోవాలి. పిల్లలకు చిన్నతనం నుంచే సరెన అలవాట్లు నేర్పించాలి. మహిళలు కూడా తమ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. స్త్రీ చేతుల్లోనే కుటుంబ ఆరోగ్యం మొత్తం ఆధారపడి ఉంటుంది. అటువంటి స్త్రీ తన ఆరోగ్యంపై జాగ్రత్త వహించకపోతే దాని ప్రభావం మొత్తం కుటుంబంపై పడుతుంది. ఇందుకోసం కొన్ని రకాలైన ఆహార నియమాలు విధిగా పాటించాలి.

కొవ్వు ఎక్కువగా ఉండే ఆహార పదార్థాలను వీలైంత తక్కువగా తీసుకోవాలి. విటమిన్లు, పోషకాలు ఎక్కువగా లభించే పండ్లు, కూరగాయలు, నట్స్ గుండె జబ్బులు వచ్చే అవకాశాలను తగ్గిస్తాయి. ఉప్పు గుండెకు చేటు చేస్తుంది. కాబట్టి ఉప్పు బాగా తగ్గించాలి.

**నడకతో ఫిట్:**

వ్యాయామం లేకుండా ఒకే చోట కూర్చుని గంటల కొద్దీ పని చే సేవారిలో గుండె జబ్బులు వచ్చే అవకాశం ఎక్కువ. అందుకే రోజు అరగంటపాటు తప్పకుండా వ్యాయామం చేయాలి. ముఖ్యంగా వాకింగ్, స్విమ్మింగ్, సైక్లింగ్, జాగింగ్ వంటి ఏరోబిక్ వ్యాయామాలు చేయాలి.

**కోపాన్ని తగ్గించుకోండి:**

ఒత్తిడి, కోపం హార్ట్‌ఎటాక్, స్ట్రోక్‌కు కారణమవుతాయి. తగిన జాగ్రత్తలు తీసు కుంటూ ప్రశాంతమెన జీవనం గడిపితే గుండె జబ్బులు వచ్చే అవకాశాలు తగ్గిపోతాయి. రిలాక్సేషన్ టెక్నిక్స్ ఇందుకు ఉపయోగపడతాయి. జీవన విధానంలో చిన్న చిన్న మార్పులు చేసుకోవడం, మందులు వాడటం ద్వారా గుండె జబ్బులు వచ్చే అవకాశాలను గణనీయంగా తగ్గించుకోవచ్చు.

**బీపీకి చెక్:**

గుండెపోటుకు కారణాల్లో ఇది ముఖ్యమెనది. అధిక రక్తపోటును నియంత్రించుకోవాలంటే డెట్, ఎక్సర్‌సైజ్, బరువు నియంత్రణలో ఉంచుకోవడం, మందులు వాడటం చేయాలి.

**స్మోకింగ్‌కు స్వస్తి:**

పొగతాగని వారితో పోల్చితే పొగతాగే వారిలో గుండె జబ్బులు వచ్చే అవకాశం రెట్టింపు ఉంటుంది. పాసివ్ స్మోకింగ్ కూడా మంచిది కాదు. స్మోకింగ్ అలవాటు ఉంటే వెంటనే మానేయండి. అలవాటు లేకపోతే అట్రాక్ట్ కాకండి.

**కొలెస్ట్రాల్:**

టోటల్ కొలెస్ట్రాల్ స్థాయి పెరిగితే హార్ట్ డిసీజ్ రిస్క్ పెరుగుతుంది. కాబట్టి కొలెస్ట్రాల్ లెవెల్స్ పరిమితిని దాటకుండా చూసుకోండి. ఒకవేళ కొలెస్ట్రాల్ ఎక్కువగా ఉంటే డాక్టర్ సూచన మేరకు మందులు వాడండి.

**హెల్తీ వెయిట్:**

అధిక బరువు మూలంగా గుండెపై ఒత్తిడి పడుతుంది. కొలెస్ట్రాల్ లెవెల్స్ పెరగడం, ట్రెగ్లిజరెడ్స్, డయాబెటిస్, అధిక రక్తపోటు వంటి సమస్యలన్నీ అధిక బరువు మూలంగానే వస్తాయి. కాబట్టి లెఫ్‌స్టయిల్‌లో మార్పులు చేసుకోవడం, వ్యాయామం చేయడం ద్వారా బరువును తగ్గించుకోవాలి. ఎత్తుకు తగిన బరువు ఉండేలా చూసుకోవాలి.

**ఆకుకూరలతో హెల్తీ:**

ఆకుకూరలు మన ఆరోగ్యానికి దోహదపడతాయని తెలుసు. అయితే పాలకూరతో ఆరోగ్యానికి కలిగే మేలు అంతా ఇంతా కాదు.. రోజు మీరు తినే ఆహారంలో ఒక పూట భోజనంలో పాలకూర తీసుకోవడం వలన ఒక వ్యక్తికి ఒక రోజుకు కావాల్సినంత విటమిన్ -ఎ లభిస్తుంది.అంతేకాక 80 గ్రాముల పాలకూరలో ఒక రోజుకు ఒక వ్యక్తికి అవసరమైన విటమిన్- సిలో సగభాగం లభ్యమవుతుంది. దీనికి తోడుగా గుండె జబ్బులకు వ్యతిరేకంగా పోరాడేందుకు దోహదపడే ఫోలేట్ కూడా పాలకూరలో పుష్కలంగా ఉంటుంది. ఈ ఫోలేట్ కేవలం గుండెజబ్బుల నుంచి రక్షణ కల్పించడం మాత్రమే కాదు. పెద్దపేగు క్యాన్సర్‌ను నివారించడంలో తోడ్పడుతుంది. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్లు రెటీనాను పరిరక్షించి కంటి చూపు మెరుగుపడటానికి దోహదపడతాయి.

**పంచ సూత్రాలు:**

మీ గుండె ఆరోగ్యంగా ఉండాలా.. మీ గుండెను సమస్యల నుంచి దూరం చేసుకోవాలంటే ఈ ఐదు సూత్రాలు పాటించండి. ఉడికించిన ఆహారాన్ని మాత్రమే తీసుకోండి. ఫాట్, ఉప్పు అధికంగా గల పదార్థాలను తీసుకోకండి దానిమ్మ పండు జ్యూస్‌ను అప్పడప్పుడు తీసుకోండి. దీనిని తీసుకోవడం ద్వారా ఫాట్ తగ్గిస్తుంది. ఎండిన కొత్తిమీర, జీలకర్రను పొడిచేసుకుని ఆహారంలో తీసుకోవాలి. గుండె సమస్యలున్నాయని తెలిస్తే.. 72 గంటల పాటు విశ్రాంతి తీసుకోవాల్సిందే. చేదు పదార్థాలు అంటే కాకర కాయల్ని ఎక్కువగా తీసుకోవడాన్ని తగ్గించడం మంచిది. అధికంగా నవ్వడం, మానసిక ఇబ్బందులు వంటివి గుండెకు చేటు చేస్తాయి. అందుకే ఎప్పుడూ సంతోషమైనా, దుఃఖమైనా సమపాళ్లలో ఉండాలని ఆరోగ్య నిపుణులు అంటున్నారు.

**కొలెస్ట్రాల్ లేని ఆయిల్:**

మీరు మార్కెట్'కి వెళ్ళినట్లయితే అక్కడ చాలా రకాల బ్రాండ్'లు అందుబాటులో ఉంటాయి. మార్కెట్'లో ఉండే ప్రతి రకం నూనె ఒక ప్రత్యేకమైన విధిని కలిగి ఉంటుంది, వీటిలో గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరిచే నూనెలను ఎలా ఎంచుకోవటం? శరీరానికి మంచి ఫాట్'ను అందించే మరియు చెడు ఫాట్'ను అందించే వాటి గురించి అవగాహన కోసం ఇక్కడ కొన్ని సూచనలు తెలుపబడ్డాయి.

నూనెలు, మొదటగా ఇవి మూడు రకాల కొవ్వు పదార్థాలతో తయారు చేయబడతాయి. ఫాట్స్, ఆయిల్స్ రెండు సాచురేటేడ్ రూపంలో మరియు అన్-సాచురేటేడ్ రూపంలో ఉంటాయి; ఇందులోని అన్-సాచురేటేడ్ ఫాట్స్, మోనోసాచురేటేడ్ యొక్క పాలీ-అన్-సాచురేటేడ్'గా మారతాయి. క్రింద తెలిపిన 3 రకాల నూనెలు గుండెను ఆరోగ్యవంతంగా ఉంచుతాయి.

# మనసుకు ఇంధనం ఆత్మ విశ్వాసం

ఒక చిన్న మెచ్చుకోలు ఎంతో నమ్మకాన్ని పెంచుతుంది..ఒక చిన్న ప్రోత్సాహపు మాట కొండంత ధైర్యాన్నిస్తుంది..ఈ నమ్మకం, ధైర్యాలే జీవితాన్ని మలుపు తిప్పే ఆత్మ విశ్వాసానికి కారణం కావచ్చు. ఆ ఆత్మవిశ్వాసం ఆకాశాన్ని అరచేతికి అందించనూవచ్చు. ఆత్మవిశ్వాసం లేదా ఆత్మాభిమానం అంటే మనం ఇతరుల పట్ల చూపించే ప్రేమ, అభిమానం, శ్రద్ధ, విలువ వంటివన్నీ కూడా మనకి మనం చేసుకోవడం. మన గురించిన మన అభిప్రాయం సమయానుసారం మారుతుంటుంది. ఆత్మవిశ్వాసం అనేది జీవితకాలమంతా ఒకే విధంగా ఉండదు. పరిస్థితులను అనుసరించి ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిచుకోవచ్చు.

మనలో ఆత్మ విశ్వాసం పెరగడానికి దోహదం చేసే అంశాలు ఎన్నో ఉంటాయి. కానీ రెండు విషయాలు ముఖ్యమైనవి. మనలను ఇతరు అంచనా వేసే విధానం, మనలను మనం అంచనా వేసుకునే విధానం తల్లిదండ్రులు, టీచర్లు, ఇతర పెద్దవారి ప్రవర్తన మనలోని ఆత్మ విశ్వాసం పెంపొందించుకోవడానికి దోహదం చేస్తుంది. ఇది చిన్న పిల్లలుగా ఉన్నపుడు మరింత ఎక్కువ ప్రభావం చూపుతుంది. తల్లిదండ్రులు పిల్లల పనులను మెచ్చుకోవడం కంటే విమర్శించడమే ఎక్కువగా ఉన్నపుడు వారు ఆత్మవిశ్వాసంతో పెరగడం చాలా కష్టమవుతుంది. ఎందుకంటే టీనేజ్‌లోనే జీవితం పట్ల సొంత అభిప్రాయాలు, విలువలు ఏర్పరుచుకోవడం మొదలవుతుంది. పిల్లలు పెద్దలు చెప్పిన దాన్ని వారి ప్రవర్తనను గమనించే వారి అభిప్రాయాలను విలువలను ఏర్పరుచుకుంటారు. ఎక్కువగా ఊహించడం లేదా కలల్లో బతకడం కూడా కొంత మందిలో ఆత్మవిశ్వాసం సన్నగిల్లడానికి కారణమవుతుంది. తమ సామర్థ్యం ఎంత(లేదా తాము భవిష్యత్తులో ఏం కావాలి) అనే దాని గురించి ప్రతి ఒక్కరికి ఒక అంచనా ఉంటుంది. ప్రతి ఒక్కరు తమకు ఆదర్శంగా ఎవరో ఒకరిని తీసుకుంటారు. ఉదాహరణకు కొంత మందికి క్రీడాకారులు స్ఫూర్తినిస్తే కొంత మందికి అకడమిక్‌గా మెరుగ్గా ఉన్నవారిని చూసి స్ఫూర్తిని పొందుతారు. సాధారణంగా తమలో ఏ సామర్థ్యం ఉందని భావిస్తారో అలాంటి సామర్థ్యాలున్న వారినే తమకు ఆదర్శంగా తీసుకుంటారు. ఉదాహరణకు చాలా త్వరగా స్నేహితులతో కలిసిపోవడం అనేది ఆత్మవిశ్వాసం పెంపొందించుకోవడానికి దోహదం చేస్తుంది. వారిలో లేని సామర్థ్యాలు కలిగిన వారిని ఆరాధించే వారిలో ఆత్మవిశ్వాసం సన్నగిల్లే అవకాశం ఉంటుంది.

# చిత్రభాను

## హీరోతో రష్మిక ఎంగేజ్‌మెంట్..



కన్నడలో సంచలన విజయం సాధించిన కిరిక్ పార్టీలో నటించి రక్షిత్ శెట్టి, రష్మిక మందన నిజజీవితంలో ఒక్కటవుతున్నారు. కిరిక్ పార్టీలో ఈ యువ జంటకు అనూహ్యమైన క్రేజ్ లభించింది. ఈ చిత్రంలో నటించిన తర్వాత వారి మధ్య పరిచయం ప్రేమగా మారింది. గత కొద్దికాలంగా సాగుతున్న అఫైర్ ముగింపు పలికి పెళ్లి చేసుకొనేందుకు సిద్ధమవుతున్నారు. ఈ రోజు రక్షిత్ శెట్టి, రష్మిక ఎంగేజ్‌మెంట్ సోమవారం బెంగళూరులో జరుగనున్నది. రీల్ లైఫ్‌లో కిరిక్ పార్టీలో జంటగా ప్రేక్షకులకు కనువిందు చేసిన రక్షిత్, రష్మిక పెళ్లి బాజాలు త్వరలో మ్రోగనున్నాయి. వారి నిశ్చితార్థం కూర్గ్ సమీపంలోని మడికెరిలోని విరాజ్‌పెట్‌లో జరుగనున్నది. ప్రైవేట్ వ్యవహారంగా జరుగుతున్న ఈ వేడుకకు అత్యంత సన్నిహితులను, ప్రముఖ సినీతారలను ఆహ్వానించినట్టు సమాచారం. హై ప్రొఫైల్ జరుగుతున్న నిశ్చితార్థ వేడుకకు దాదాపు 2500ని ఆహ్వానించినట్టు తెలుస్తున్నది. అతిథుల జాబితాలో ఉపేంద్ర, సుదీప్, యష్, ఇతర హీరోలు ఉన్నారు. టాలీవుడ్‌కు చెందిన కొందరు సినీ ప్రముఖులు కూడా ఈ కార్యక్రమానికి హాజరవుతున్నట్టు సమాచారం. కెరీర్ మంచి జోష్‌లో ఉన్న సమయంలో రష్మిక పెళ్లి చేసుకోవడం చర్చానీయాంశమైంది.



## హాలీవుడ్ సీక్వెల్‌లో...

హాలీవుడ్‌లో ప్రియాంకచోప్రా హవా కొనసాగుతున్నది. క్వాంటికో సిరీస్‌తో పాటు బేవాచ్ సినిమాలో చక్కటి అభినయంతో ఆకట్టుకున్న ఆమె వరుస అవకాశాల్ని అందుకుంటున్నది. తాజాగా ఆమె మరో ఆంగ్ల చిత్రానికి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. భారత సంతతికి చెందిన బ్రిటన్ దర్శకురాలు గురీందర్‌చధా దర్శకత్వంలో 2002లో రూపొందిన చిత్రం బెండ్ ఇట్ లైక్ బెక్‌హమ్. స్పోర్ట్స్ డ్రామా కథాంశంతో తెరకెక్కిన ఈ చిత్రం విమర్శకుల ప్రశంసలతో పాటు చక్కటి వసూళ్లను సాధించింది. ఈ చిత్రానికి సీక్వెల్‌ను రూపొందించేందుకు గురీందర్‌చధా సన్నాహాలు చేస్తున్నారు. ఈ సీక్వెల్‌లో ప్రియాంకచోప్రా కథానాయికగా నటించనున్నట్లు తెలిసింది. ఇండో బ్రిటన్ కథాంశంతో ఓ జంట ప్రేమాయణం నేపథ్యంలో ఈ సినిమా సాగుతుందని, సంగీతానికి ప్రాధాన్యముంటుందని దర్శకురాలు తెలిపింది. ఇందులో ప్రియాంకచోప్రా పాత్ర ఛాలెంజింగ్‌గా సాగుతుందని సమాచారం.





## చిరంజీవి జోక్యం చేసుకోలేదు.. ఎలా చెబితే అలా చేస్తాను అన్నారు.. అదో కల..




సినీ పరిశ్రమలోకి ప్రవేశించిన కొద్దిరోజులకే తన ప్రతిభతో స్టార్ కొరియోగ్రాఫర్‌గా పేరుపొందరు వీజే శేఖర్. అగ్రతారల చేత స్టెప్పులు వేయించి మెప్పించారు. చిరంజీవి మొదలుకొని పలువురు స్టార్ కథానాయకులకి ఆయన న ృత్యాలు సమకూర్చారు. బీ జయ దర్శకత్వం వహించిన వైశాఖం సినిమాలో అన్ని పాటలకీ శేఖర్ న ృత్యాలు సమకూర్చారు. ఆ చిత్రం త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానున్నది. ఈ సందర్భేగా మీడియాతో ఆయన మాట్లాడారు. కోరియోగ్రాఫర్‌గా తొమ్మిదేళ్ల ప్రయాణం నిరాటంకంగా సాగింది. 400 పాటలకు న ృత్యాలు సమకూర్చను. సినిమాలోని అన్ని పాటలకీ ఒక్కరే న ృత్యరీతులు సమకూర్చితే ఆ ప్రభావం, ఆ ఫలితమే వేరుగా ఉంటాయి. గుండెజారి గల్లంతయ్యిందే, వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్ తర్వాత ఒక సినిమాలోని అన్ని పాటలకీ న ృత్యాలు సమకూర్చాను. కాబట్టి వాటికి మంచి స్పందన వచ్చింది అని శేఖర్ అన్నారు.ఖైదీ నంబర్ 150కి పనిచేయడం ఎప్పటికీ గుర్తుండిపోయే విషయం. చిన్నప్పట్నుంచీ చిరంజీవిని, ఆయన డ్యాన్స్‌ని చూస్తూ పెరిగాను. ఆయన చిత్రానికి నేను పనిచేయడం ఓ కలలా అనిపించింది. అమ్మడు లెట్స్ డు కుమ్ముడు...'తో పాటు 'మి మి మిమ్మిమ్మి' పాటకి న ృత్యాలు సమకూర్చా. డ్యాన్సుల్లో తిరుగులేని స్టార్ అయినప్పటికీ చిరంజీవిగారు 'మీరెలా చెబితే అలా చేస్తాను మాస్టర్..' అంటూ సెట్లోకి వచ్చారు.

## పెళ్లి సందడిలో...

చేతినిండా పండిన గోరింటాకు, సంప్రదాయాన్ని ప్రతిబింబించే వస్త్రధారణ, చిరునవ్వుతో సిగ్గులమొగ్గవుతూ అచ్చం పెళ్లికూతురిలా ముస్తాబై సోషల్‌మీడియాలో సందడి చేస్తున్నది పంజాబీ సుందరి తమన్నా. అయితే ఇదంతా ఆమె పెళ్లికోసం అనుకుంటే పొరపడినట్లే. తన సోదరుడు వివాహ వేడుకకు సిద్ధమవుతూ తమన్నా చేస్తున్న హంగామా ఇప్పుడు సోషల్‌మీడియాలో హాట్‌టాపిక్‌గా మారింది. వివరాల్లోకి వెళితే..అమెరికాలో వైద్యుడిగా పనిచేస్తున్న తమన్నా సోదరుడు ఆనంద్‌భాటియా వివాహం త్వరలో జరగనుంది. మెహందీ, సంగీత్ వంటి పూర్వ వివాహ ఘట్టాలు పూర్తయ్యాయి. ఈ వేడుకల్లో తమన్నా ఫుల్ జోష్‌తో కనిపించింది. వరుస ఫొటోల్ని తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో పోస్ట్ చేస్తూ సంతోషాన్ని వ్యక్తం చేసింది. సోదరుడి వివాహ వేడుక కోసం తాజా షూటింగ్‌లకు పూర్తి విరామమిచ్చిన ఈ మిల్కీబ్యూటీ పెళ్లి ఘట్టాన్ని మొత్తం తానే పర్యవేక్షిస్తున్నదట. తన ఇల్లంతా పెళ్లిసందడితో కళకళలాడిపోతున్నదని, ఈ ఆనందమంతా తనదేనని తమన్నా ఇన్‌స్టాగ్రామ్‌లో వ్యాఖ్యానించింది. ప్రస్తుతం తమన్నా తమిళంలో మూడు సినిమాల్లో నటిస్తున్నది. తెలుగులో సందీప్‌కిషన్ సరసన ఓ చిత్రంలో నటిస్తున్నది. హిందీలో ఖామోషీ సినిమా చేస్తున్నది.

## అఖిల్ రెండో సినిమా కథ ఇదేనా..??



అఖిల్ అక్కినేని అఖిల్ సినిమా తర్వాత కొత్త మూవీకి గ్యాప్ తీసుకున్న విషయం తెలిసిందే. మొదటి సినిమా తోనే ప్రపంచ స్థాయి యాక్షన్ మూవీ లాంటిది తీయబోయి ధారుణం గా దెబ్బ తిన్నాడు. దాంతో రెండోసారైనా మంచి సినిమాతో ప్రేక్షకుల ముందుకు రావాలని ప్లాన్ చేసుకున్న అఖిల్..ఫైనల్ గా తన సెకండ్ మూవీని లాంఛ్ చేశాడు. మనం సినిమాతో అక్కినేని ఫ్యామిలీకి బిగ్గెస్ట్ హిట్‌ను అందించిన విక్రమ్ కే కుమార్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పుడు విక్రమ్ దర్శకత్వంలో తాను చేస్తున్నది రొమాంటిక్ లవ్ స్టోరీ అని చెప్పాడు అఖిల్. ఇదొక ప్రయోగాత్మక కథతో తెరకెక్కుతున్న సినిమా అని తెలిపాడు. ఇందులో యాక్షన్ అనేది ఒక పార్ట్ అని.. పూర్తి స్థాయి యాక్షన్ సినిమా మాత్రం కాదని అఖిల్ తెలిపాడు. ఈ చిత్రం టిపికల్ విక్రమ్ కుమార్ స్టయిల్లో ఉంటుందని చెప్పాడు. యాక్షన్ సన్నివేశాలు కూడా కొత్తగా ఉంటాయన్నాడు.ఇప్పటికైతే ఇదే ఆ కథ అంటూ ఒక స్టోరీ వినిపిస్తోంది ఆ లవ్ స్టోరీలోకి వెళితే, సినిమాలో హీరో హీరోయిన్లు చిన్నప్పుడే ఈ ఇంటి నుంచి ఆ ఇంటికి, ఆ ఇంటి నుంచి ఈ ఇంటికి మారిపోతారట. అది కూడా హిందూ కుటుంబం నుంచి ముస్లిం కుటుంబానికి, ముస్లిం కుటుంబం నుంచి హిందూ కుటుంబానికి మారిపోతారట. ఇక ఆ తర్వాత ఇద్దరూ అనుకోకుండా ప్రేమలో పడటం జరుగుతుందట. అంటే హీరోయిన్ తన ఇంటికే కోడలిగా వెళ్లాల్సిన పరిస్థితి, హీరో తన ఇంటికే తను అల్లుడిగా వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. ఇక ఈ ఇంట్రెస్టింగ్ విషయం ఇంటర్వెల్ బ్యాంగ్ లో హీరో హీరోయిన్ల అమ్మలకు తెలిసిపోతుందట. ఇక అక్కడి నుంచి సినిమా క్లైమాక్స్ వరకూ ఓ రేంజ్ లో అలరిస్తుందని ఇన్నర్ టాక్. ఇంతకు ముందు విక్రమ్ తీసిన సినిమాల్లో కూడా ఇలాంటి కుటుంబ ఎమోషనల్ డ్రామాలని బాగానే నడిపాడు ఇదేమాటని అఖిల్ మళ్ళీ చెప్తూ "విక్రమ్ గత సినిమాల్లో మాదిరే ఇందులోనూ హ్యూమన్ ఎమోషన్స్‌కు పెద్ద పీట వేశాడని.. తనలోంచి కొత్త కొత్త విషయాల్ని విక్రమ్ బయటికి తీస్తున్నాడని.. వాటి గురించి తనకు కూడా ఇప్పటిదాకా తెలియదని అన్నాడు.

# ఉత్కంఠ పోరులో విండీస్ విజయం



ఆంటిగ్వా: రెండు వరుస విజయాలతో జోరుమీద ఉన్నకరీబియన్ పర్యటనలో భారత జట్టుకు ఆతిథ్య విండీస్ షాక్ ఇచ్చింది. నాలుగో మ్యాచ్‌లో గెలిచి సిరీస్ సొంతం చేసుకోవాలనుకున్నభారత్ ఆశలకు గండి కొట్టింది. సిరీస్‌లో విండీస్ తొలి విజయాన్నినమోదు చేసుకుంది. 190 పరుగుల స్వల్ప ఛేదనకు దిగిన భారత్, 49.4 ఓవర్లలో 178 పరుగులకే ఆలౌటైంది. ఉత్కంఠగా సాగిన పోరులో వెండీస్ 11 పరుగుల తేడాతో సిరీస్ ఆశలను సజీవంగా ఉంచుకుంది.

ప్రస్తుతం ఐదు వన్డేల సిరీస్‌లో భారత్ 2-1తో ఆధిక్యంలో ఉంది. భారత బ్యాట్స్‌మెన్ రహానె 60(91), మహేంద్రసింగ్ ధోనీ 54(114) మినహా మరెవరూ చెప్పుకోదగ్గ స్థాయిలో రాణించలేదు. విండీస్ సారథి జేసన్ హోల్డర్ 9.4 ఓవర్లలో 27 పరుగులకే ఐదు వికెట్లు తీసి విండీస్ విజయంలో కీలకపాత్ర పోషించాడు. మొదట టాస్ గెలిచి బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్.. భారత బౌలర్లు ఉమేశ్ యాదవ్(3/36), హార్దిక్ పాండ్య(3/40), కుల్‌దీప్(2/31)లు బంతితో రాణించడంతో విండీస్ నిర్ణీత ఓవర్లలో 189 పరుగులు చేసింది. లూయిస్ 35(60), కైల్ హోప్ 35 (63), షెయ్ హోప్ 25 (39)లు పర్వాలేదనిపించారు. విండీస్ కెప్టెన్ హోల్డర్‌కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది.

### విఫలమైన టాప్ ఆర్డర్

సిరీస్ తొలి మ్యాచ్ నుంచి రాణిస్తున్న భారత టాప్ ఆర్డర్ నాలుగో వన్డేలో ఘోరంగా విఫలమైంది. బంతితో బౌలర్లులు రాణించి విండీస్‌ను కట్టడిచేసినా బ్యాటింగ్‌లో విఫలమైంది.జోసెఫ్ బౌలింగ్‌లో దినేశ్ కార్తిక్ కూడా అలాంటి బంతికే వెనుదిరిగాడు. ఇద్దరి క్యాచ్‌లను కీపర్ షెయ్ అందుకున్నాడు. ఆదుకుంటాడనుకున్న జాదవ్(10), ను నర్స్ బోల్తా కొట్టించడంతో భారత్ పతనం మొదలైంది. తర్వాత వచ్చిన పాండ్య 20 (21) దూకుడుగా ఆడినా భారత్‌ను విజయతీరాలకు చేర్చలేకపోయారు. ఊపుమీదున్న పాండ్యాని హోల్డర్ బౌల్డ్ చేయడంతో మ్యాచ్ విండీస్ వైపు మళ్లింది. ధోని54(114) చేసిన ఒంటరి పోరాటం భారత్‌ను విజయ తీరాలకు చేర్చలేకపోయింది.

# భారత కోచ్ పదవికి మరో దరఖాస్తు..



దిల్లీ: భారత ప్రధాన కోచ్ పదవికి పోటీ క్రమంగా పెరుగుతోంది. తాజాగా ఈ రేసులోకి మరో మాజీ ఆటగాడు వచ్చి చేరాడు. ఇంతకీ అతనెవరంటే వెస్టిండీస్ ఆల్‌రౌండర్ ఫిల్ సిమన్స్. వెస్టిండీస్, ఐర్లాండ్, జింబాబ్వే జట్లకు సిమన్స్ కోచ్‌గా సేవలు అందించాడు. కోచ్‌గా సిమన్స్‌కు మంచి రికార్డు ఉంది. దక్షిణాఫ్రికాకి చెందిన ఓ దిగ్గజ ఆటగాడు సైతం భారత ప్రధాన కోచ్ పదవికి దరఖాస్తు చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు సమాచారం. ఛాంపియన్స్ ట్రోఫీ అనంతరం భారత కోచ్ పదవికి అనిల్ కుంబ్లే రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. దీంతో బీసీసీఐ కోచ్ పదవి కోసం మరిన్ని దరఖాస్తులు ఆహ్వానించింది. ఇప్పటికే కోచ్ రేసులో రవిశాస్త్రి, సెహ్వాగ్, టామ్‌మూడీ, దొడ్డా గణేశ్, లాల్‌చంద్ రాజ్‌పుత్ ఉన్నారు. తాజాగా విండీస్ మాజీ ఆటగాడు ఫిల్ సిమన్స్ భారత ప్రధాన కోచ్ పదవికి దరఖాస్తు చేసినట్లు సమాచారం. ఐర్లాండ్ జట్టుకి ఎనిమిదేళ్ల పాటు సిమన్స్ కోచ్‌గా సేవలందిం చాడు. 2011, 15 ప్రపంచకప్‌ల్లో ఐర్లాండ్... ఇంగ్లాండ్, వెస్టిండీస్, జింబాబ్వేపై విజయాలు సాధించింది. ఆ తర్వాత 2016లో వెస్టిండీస్ జట్టు.. సిమన్స్ కోచ్‌గా ఉన్న సమయంలోనే టీ20 ప్రపంచకప్ అందుకుంది. కోచ్‌గా సిమన్స్‌కు మంచి అనుభవం ఉందని, ఆటగాళ్లను పూర్తిస్థాయిలో సిద్ధం చేస్తాడని, మంచి జట్టుని తయారు చేస్తాడని వెస్టిండీస్ క్రికెట్ బోర్డు మాజీ చీఫ్ ఎగ్జిక్యూటీవ్ మిచెల్ తెలిపారు.కోచ్ పదవికి దరఖాస్తు చేసిన వారి కోసం బీసీసీఐ జులై 9 వరకు గడువు పెట్టింది. దరఖాస్తుదారులందరికీ గంగూలీ, లక్ష్మణ్, సచిన్ నేతృత్వంలోని క్రికెట్ సలహా మండలి ఇంటర్వ్యూలు నిర్వహించనుంది.

# కనుల పండువగా బోనాల జాతర



కరీంనగర్ : కాళ్లకు పసుపు పారాణి.. నెత్తిన బోనాలు.. సంప్రదాయ దుస్తులు.. పసుపు కుంకుమల సువాసనలు.. శివసత్తుల పూనకాలు.. డప్పు చప్పుళ్లు.. పోతురాజుల విన్యాసాలు.. నూతనోత్సాహంతో యువత నృత్యాలు.. మదినిండా భక్తిశ్రద్ధలతో పెద్దమ్మబోనాలు వైభవంగా జరిగాయి. కరీంనగర్ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పెద్దమ్మ బోనాల జాతర కన్నుల పండువగా నిర్వహించారు. కట్టరాంపూర్, అంబేద్కర్ స్టేడియం చౌరస్తా, బోయవాడ, గణేష్‌నగర్, జ్యోతినగర్, కోతిరాంపూర్, గోదాంగడ్డ, తదితర ప్రాంతాల నుంచి మహిళలు, యువతులు ఇంటికో బోనం చొప్పున తరలివచ్చి పెద్దమ్మ తల్లిని తలచుకొని పులకరించి పోయారు. అంబేద్కర్ స్టేడియం వద్ద అందరూ కలుసుకుని భగత్‌నగర్ ద్వారా రాం చంద్రాపూర్ కాలనీలోని పెద్దమ్మగుడి చేరుకున్నారు. ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి పెద్దపట్నంపై బోనాలు, పసుపు, కుంకుమలు, గాజులు, ఒడి బియ్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. తమతోపాటు అన్ని వర్గాలను చల్లగా చూడాలని, వర్షాలు కురిసి పాడిపంటలతో ప్రజలు సుఖ శాంతులతో వర్ధిల్లాలని వేడుకున్నారు. సంఘం అధ్యక్ష, కార్యదర్శులు కంకటి పరశురాములు, కీర్త అంజయ్య, ఉపాధ్యక్షులు రంగవేని లక్ష్మణ్, కారుపాక లక్ష్మణ్, కోశాధికారి పిట్టల లింగయ్య, గౌరవాధ్యక్షులు కోలకాని నర్సయ్య, నూనె రామస్వామి, ముఖ్య సలహాదారు మూల జైపాల్, నాగుల లక్ష్మణ్, కార్యవర్గ సభ్యులు ముదిరాజ్ కులస్థులు పాల్గొన్నారు.

ప్రజలు సుఖశాంతులతో వర్ధిల్లాలి : తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు ఆచార పంప్రదాయాలకు కట్టుబడి ఆర్థికంగా స్థిరపడుతూ సుఖశాంతులతో వర్ధిల్లాలని రాష్ట్ర ఆర్థిక, పౌర సరఫరాల శాఖ మంత్రి ఈటల రాజేందర్ అన్నారు. పెద్దమ్మ బోనాల జాతరలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. బోనాలు, జాతరలు ప్రజలందరినీ ఆధ్యాత్మికంగా కలుపుతాయన్నారు. పెద్దమ ఆలయంలో మేయర్ సర్దార్ రవీందర్‌సింగ్ బోనం ఎత్తుకుని పూజలు నిర్వహించారు. కార్పొరేటర్లు సునీల్‌రావు, జయశ్రీ, రవీందర్‌గౌడ్ పాల్గొన్నారు.

# కళలకు ప్రాంతీయ భేదాలు లేవు

## ఘనంగా అన్నమయ్య జయంత్యుత్సవాలు

జగిత్యాల : కళలకు ప్రాంతీయ బేధాలులేవని ఉమ్మడి రాష్ట్రంలో వెలుగులోకి రాని కళలన్నింటినీ తెలంగాణ ప్రభుత్వం గుర్తించి ప్రాధాన్యం ఇస్తోందని మాజీ ఎంపీ, తెలంగాణ ప్రభుత్వ దిల్లీ అధికార ప్రతినిధి సముద్రాల వేణుగోపాలచారి అన్నారు. లాస్య సంగీత అకాడమీ ఆధ్వర్యంలో స్థానిక గీతాభవనంలో వాగ్గేయకారులు అన్నమయ్య జయంతి 609వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. త్వరలోనే ప్రభుత్వం ప్రపంచ తెలుగు మహాసభలు నిర్వహించనుందని ఇందులో కళాకారులందరికీ సముచిత ప్రాధాన్యం కల్పించనున్నట్లు పేర్కొన్నారు. సీఎం కేసీఆర్‌కు ధర్మపురి లక్ష్మీనరసింహుడంటే ఎనలేని భక్తి చూపుతారని ఇక్కడ వేద పండితుల పోస్టుల మంజూరుకు ఆయన దృష్టికి తీసుకెళ్తానన్నారు. అన్నమయ్య కీర్తనల ఆలాపలో కళాకారులు ఉత్తమ ప్రతిభచూపారని ప్రశంసించారు. ప్రముఖ వాస్తు, జ్యోతిష్య పండితులు నంబి వేణు గోపాలా చార్యులు మాట్లాడుతూ పాశ్చాత్య సంస్కృతిలో భారతీయ సంగీతానికి ఆదరణ తగ్గుతోందని అన్నారు.

అంతకుముందు నిర్వాహకులు గుండి జగదీశ్వరశర్మ, లలితాప్రసాద్ అన్నమయ్య కీర్తనలతో ఆకట్టుకున్నారు.

నంబి వేణుగోపాలా చార్యులను ప్రభుత్వ సలహాదారు సముద్రాల వేణుగోపాలాచారి ఘనంగా సత్కరించారు.

కార్యక్రమంలో తెరాస నియోజకవర్గ బాధ్యులు డాక్టర్ సంజయ్‌కుమార్, ధర్మపురి దేవస్థానం అధ్యక్షుడు డాక్టర్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి, పాలెపు చంద్రశేఖర్, టి.వి.సూర్యం, సిరిసిల్ల శ్రీనివాస్, రఘుపతిశర్మ తదితరులు పాల్గొన్నారు.

# అరుంధతి రాయ్‌కు సుప్రీంలో ఊరట



దిల్లీ: ప్రముఖ రచయిత్రి, బుకర్ ప్రైజ్ విజేత అరుంధతి రాయ్‌కు సోమవారం సుప్రీంకోర్టులో ఊరట లభించింది. బాంబే హైకోర్టులోని నాగ్‌పూర్ బెంచ్ ఆమెకు జారీచేసిన నేరారోపణ విచారణ నోటీసులను నిలిపివేస్తూ సర్వోన్నత న్యాయస్థానం ఉత్తర్వులు జారీచేసింది. దిల్లీ యూనివర్సిటీ ప్రొఫెసర్ జి.ఎన్.సాయిబాబాను సుదీర్ఘ కాలంగా జైలులో బంధించడం, ఆయనకు బెయిల్ నిరాకరించడంపై ఆమె ఓ ఆంగ్ల మ్యాగజైన్‌లో వ్యాసం రాశారు. దీంతో ఆమెకు బాంబే హైకోర్టు ధిక్కార నోటీసులు జారీచేసింది.

అంతేకాకుండా ఆమె న్యాయస్థానంలో విచారణకు హాజరు కావాలని నోటీసులు జారీచేసింది.

అయితే, తనకు వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు ఇవ్వాలని ఆమె గతంలో పలుమార్లు న్యాయస్థానాన్ని అభ్యర్థించారు. మావోయిస్టులతో సంబంధాలు ఉన్నాయంటూ ఆచార్య సాయిబాబాను 2014లో గడ్చిరోలి పోలీసులు అరెస్టుచేసిన విషయం తెలిసిందే.

# విశ్వబ్రాహ్మణులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి



హైదరాబాద్ : విశ్వబ్రాహ్మణులను ఆదుకునేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని తెలంగాణ విశ్వబ్రాహ్మణ సంఘం నేతలు డిమాండ్ చేశారు. విశ్వబ్రాహ్మణుల్లో 50 ఏళ్లు దాటిన ప్రతీ ఒక్కరికి పింఛను సౌకర్యం కల్పించాలన్నారు. హైదరాబాద్‌లో 10 ఎకరాల స్థలంలో ప్రొఫెసర్ జయశంకర్, శ్రీకాంతాచారి పేరిట విశ్వబ్రాహ్మణ భవన్‌ను నిర్మించాలని కోరారు. ఆదివారం ఉప్పల్‌లోని మేకల భారతి గార్డెన్‌లో తెలంగాణ విశ్వబ్రాహ్మణ సంఘం విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశం లో పాల్గొన్న విశ్రాంత న్యాయమూర్తి చంద్రకాంత్, సంఘం అధ్యక్షుడు ఎర్రోజు భిక్షపతి, ప్రధాన కార్యదర్శి పద్మాచారి, కోశాధికారి వీరభద్రాచారి, మహిళా విభాగం అధ్యక్షురాలు జలిత, సుదర్శనచారి తదితరులు పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం దృష్టికి ఆయా సమస్యలను ఇప్పటికే తీసుకెళ్లామన్నారు. ప్రభుత్వానికి అనుకూలంగా ఉంటూనే హక్కుల కోసం ఉద్యమాలు చేస్తామన్నారు. న్యాయమైన డిమాండ్లు పరిష్కరించే వరకు వివిధ రూపాల్లో సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. జులై 30న నగరంలో భారీ బహిరంగ సభను నిర్వహిస్తామన్నారు. సభ ద్వారా విశ్వబ్రాహ్మణుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు.

# కాంగ్రెస్‌పై నితీశ్ మళ్లీ విమర్శలు



పట్నా: కాంగ్రెస్‌పై మరోసారి విమర్శలకు దిగారు బిహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్. రాష్ట్రపతి అభ్యర్థి ఎంపిక విషయంలో కాంగ్రెస్ నిర్ణయాన్ని ఆయన తప్పుబట్టారు. ఈ సందర్భంగా సోమవారం మీడియాతో మాట్లాడిన నితీశ్.. కాంగ్రెస్ ఓ పెద్ద పార్టీ కానీ.. ప్రతిపక్షంలోని మిగతా పార్టీలతో కాంగ్రెస్‌కు సంబంధాలు బలహీనంగా ఉన్నాయి. ప్రతిపక్ష పార్టీల మధ్య ఐకమత్యం ఒక్కటే ఉంటే సరిపోదు. భాజపా తీసుకున్న నిర్ణయాలపై ప్రతిపక్షానికి ప్రత్యామ్నాయ మార్గం ఉండాలి. అంతేగానీ.. కేవలం స్పందిస్తామంటే మాత్రం అది పనిచేయదు అంటూ విమర్శలు చేశారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లోనైనా ఈ ప్రత్యామ్నాయాన్ని ఎంపిక చేసుకోవాలని సూచించారు.

రాష్ట్రపతి అభ్యర్థి విషయంలో కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రతిపక్షాన్ని కాదని నితీశ్‌కుమార్ ఎన్డీయేకు మద్దతిచ్చిన విషయం తెలిసిందే. కాగా.. బిహార్ ప్రభుత్వంలో జేడీయూ, ఆర్జేడీ, కాంగ్రెస్ కూటములుగా ఉన్నాయి. దీంతో నితీశ్ మద్దతు నిర్ణయంతో కూటమి విడిపోయే అవకాశముందని వూహాగానాలు వినిపించాయి. మరోవైపు కూటమిలోని మరో పార్టీ ఆర్జేడీ కూడా ప్రతిపక్షానికే మద్దతు తెలిపింది. దీంతో బిహార్ ప్రభుత్వం పడిపోతుందని పుకార్లు మొదలయ్యాయి. అయితే తాజాగా కాంగ్రెస్ పార్టీపై నితీశ్ వరుస విమర్శలు చేస్తూనే ఉన్నారు.

నిన్న జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశంలోనూ కాంగ్రెస్‌పై చురకలంటించారు. కూటములను కాంగ్రెస్ అసమర్థంగా నిర్వహిస్తోందని, అందుకు అసోం ఎన్నికలు, రాష్ట్రపతి అభ్యర్థి నిర్ణయమే ఉదాహరణ అని ఎద్దేవా చేశారు.

తాజాగా సోమవారం కూడా నితీశ్ కాంగ్రెస్ ధోరణిని తప్పుబట్టారు. అంతేగాక, కేంద్రం తీసుకొచ్చిన జీఎస్టీపై ప్రతిపక్షాలు విమర్శలు చేస్తుంటే.. నితీశ్ మాత్రం మద్దతిస్తున్నారు.

జీఎస్టీకి మేం మద్దతిస్తాం. అమలు ప్రారంభంలో ఏమైనా సమస్యలుంటే.. అవి తొందర్లోనే పరిష్కారమవుతాయి అని నితీశ్ అన్నారు. దీంతో బిహార్ ప్రభుత్వంలోని కూటమి భవిష్యత్ ఏంటా అని సర్వత్రా ఆసక్తి నెలకొంది.

# నటి అపహరణ కేసులో కొత్త మలుపు

కేరళ: మలయాళ నటి అపహరణ, లైంగిక వేధింపుల కేసుకు సంబంధించి ప్రముఖ నటుడు దిలీప్‌ను పోలీసులు కొన్ని రోజుల క్రితం విచారించిన సంగతి తెలిసిందే. దాదాపు 13 గంటలపాటు ఆయన్ను, దర్శకుడు నదిర్ షాను విచారించారు. కాగా ఈ కేసు తాజాగా మరో మలుపు తిరిగింది. దిలీప్ సినిమా గోరెజెట్టన్ పూరం సెట్‌లో ఈ కేసుకు సంబంధించిన ప్రధాన నిందితుడు పల్సర్ సుని ఉన్న ఫొటోలు కొన్ని సోషల్‌మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి.

దీంతో దిలీప్-సునికి మధ్య సంబంధం ఏంటనే ప్రశ్నలు మొదలయ్యాయి.

కొన్ని రోజుల క్రితం దిలీప్, నదిర్ షా.. పల్సర్ సుని బ్లాక్‌మెయిల్ చేస్తున్నారని పోలీసులకు ఫిర్యాదు చేశారు. తన మేనేజర్‌కు సుని స్నేహితుడు ఫోన్ చేసి పెద్ద మొత్తంలో డబ్బులు ఇవ్వాలని బెదిరించినట్లు దిలీప్ పోలీసులకు తెలిపారు.

తన ఫిర్యాదుకు సంబంధించి పూర్తి వివరాలు ఇచ్చామని, పోలీసులు తన ఫిర్యాదుపై దర్యాప్తు చేస్తున్న తీరు సంతృప్తి కలిగించిందని ఇటీవల దిలీప్ మీడియాతో అన్నారు.








Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published from ANH Apartments, Block-A, Flat No. 508, Bazar Ghat, Red Hills, Hyderabad-500 004. and printed at **VIJAYABHANU PRESS**, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003. R.N.I. No. 37754/81. Postal Regd. No. H-HD-1017/2006-08, Phone : 040 23370933, Fax : 040 66770933, Cell: 9701529570 ☆ e-mail: vijayabhanudaily@gmail.com